## అహంకారానికి నిలువెత్తు రూపం జగన్



- -విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నం
- -అసెంబ్లీకి రాకుండా అబద్ధాలు చెబితే ఎలా
- -అధికారం ఉన్నా..లేకున్నా జగన్ ఎప్పుడూ ప్రజలకు దూరమే
- -జగన్ విమర్శలపై కౌంటర్ ఇచ్చిన మంత్రి లోకేశ్

2వ పేజీలో...





ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు వినతి
హోంమంత్రి అమిత్ షా, గడ్కరీలతో భేటీ

# ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి

2వ పేజీలో...

## అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

### నటనలు మాని...పార్టీకోసం నిజంగానే పనిచేయండి
### కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు.

2వ పేజీలో...

## సీఎంను కలిసిన సీపీఐ బృందం



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: సీఎం రేవంత్ రెడ్డిని ఆయన స్వగృహంలో సీపీఐ నాయకులు మర్యాదపూర్వ కంగా కలిశారు. స్థానికంగా జరిగి న ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ప్రభా వం ఉ ంటుంది తప్పితే ఆయా పార్టీ లు అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాల విధానాలు ప్రతిబింబి చవని అన్నారు. అదే సందర్భంగా కాంగ్రెస్, సీపీఐల మధ్య 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జరి గిన ఒప్పందం ప్రకారంగా సీపీఐకి రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికి ప్రస్తుతం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానంతో మాట్లాడి సానుకూ లంగానే స్పందించారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ పాల్గొన్నారు.

## లెక్కలు తప్పు... అన్నింటా సున్నాలే



2వ పేజీలో...

- -సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు టోపీ
- -నిరుద్యోగ భృతి పేరుతో మోసం
- -4లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా
- -గతానికి..నేటికీ తేడాను ప్రజలు గుర్తించారు
- -బడ్జెట్‌పై నిలదీసిని వైకాపా అధినేత జగన్

అమరావతి, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మిడియాకు వివరించారు.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

- -చురుకుగా సహాయక చర్యలు
- -కార్పొరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు
- -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు.



3వ పేజీలో...

## సెర్బియా పార్లమెంటులో .. పొగబాంబులతో రణరంగం



- సెర్బియా పార్లమెంట్‌లో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదంతో ఉద్రిక్తత
- ప్రధాని రాజీనామా ఆమోదించాలంటూ విపక్షాల పట్టు
- ఘర్షణలో ముగ్గురు సభ్యులకు గాయాలు

ఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: సెర్బియా ప్రధాన మంత్రి మిలోస్ పుచెవిచ్ రాజీనామాను ఆమోదించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటులో విపక్షాలు నిరసన చేపట్టాయి. ఈ క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో స్మోక్ బాంబులు విసరడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పార్లమెంటులో సభ్యులు కోడిగుడ్లు, నీళ్ల బాటిళ్లు కూడా విసురుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

3వ పేజీలో...



### మహాకుంభ్‌లో 30 కోట్లు సంపాదించారు..
### సక్సెస్ స్టోరీ చెప్పిన సీఎం యోగి

## ఓ కుటుంబానికి 130 బోట్లు..

లక్నో, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళా జరిగిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌లో సుమారు 66 కోట్ల మంది పుణ్య స్నానాలు చేశారు. త్రివేణి సంగమ తీరం సుమారు 45 రోజుల పాటు జనంతో కిక్కిరిసిపోయింది. అయితే అక్కడ బోట్లు నడుపుకునే ఓ కుటుంబం 30 కోట్లు ఆర్జించినట్లు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మంగళవారం మాట్లాడుతూ ఈ విషయాన్ని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో.. ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. ప్రతిపక్షాలకు కౌంట్‌డౌన్ మొదలైందని, వాళ్లను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు.ప్రయాగ్‌రాజ్‌లోని నావికుల్ని ప్రభుత్వం దోచుకున్నట్లు చేసిన ఆరోపణలపై సీఎం యోగి బదులిస్తూ..

2వ పేజీలో...

## రెండుసార్లు ఫెయిల్.. అయినా ప్రధానిగా ఛాన్స్

### రాజీవ్ గాంధీపై మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి తన వివాదస్పద వ్యాఖ్యలతో పార్టీని ఇరుకున పెట్టారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన రెండు సార్లు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారని.. అలాంటి వ్యక్తి దేశ ప్రధాని ఎలా అయ్యారోనంటూ వ్యాఖ్యానించారు. ప్రముఖ మీడియా సంస్థకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'నేను, రాజీవ్ గాంధీ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో కలిసి చదువుకున్నాం. నాడు ఆయన పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. విశ్వవిద్యాలయం విద్యార్థులను ఉత్తీర్ణులు చేయాలనే ప్రయత్నిస్తుంది. కానీ, రాజీవ్ మాత్రం విఫలమయ్యారు. ఆ తర్వాత లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో కూడా ఫెయిల్ అయ్యారు.

3వ పేజీలో...

## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

### ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
### సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: ఎఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై



తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు.

3వ పేజీలో...



చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.

వేధింపులు, కిడ్నాప్‌లు, దొంగతనం, మర్డర్ లాంటి ఘటనలు ఒక్కటి కూడా నమోదు కాలేదన్నారు. 66 కోట్ల మంది వచ్చి .. సంతోషంగా వెళ్లారని, రాలేని వారు మిస్సైనట్లు భావిస్తున్నారని, వచ్చి వెళ్లినవారు తన్మయత్వంలో ఉన్నారని ఆయన అన్నారు. మహాకుంభ్ కోసం 7500 కోట్లు పెట్టుబడి పెట్టామని, దాని ద్వారా వివిధ రంగాలకు సుమారు మూడు లక్షల కోట్ల ఆదాయం వచ్చినట్లు సీఎం వెల్లడించారు. మహాకుంభ్ ఈవెంట్ ద్వారా హెటల్ పరిశ్రమకు 40 వేల కోట్లు, ఆహార.. నిత్యావసరాలకు 33 వేల కోట్లు, రవాణాకు 1.5 లక్షల



కోట్లు, మతపరమైన కార్యక్రమాలకు 20 వేల కోట్లు, విరాళాల రూపంలో 660 కోట్లు, టోల్ ట్యాక్స్ రూపంలో 300 కోట్లు, ఇతర ఆదాయం రూపంలో 66 వేల కోట్లు వచ్చినట్లు సీఎం యోగి అసెంబ్లీలో తెలిపారు.

# ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: ఎపిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఇతోధికంగా నిధులు అందించాలని కేంద్రానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవించారు. ఈ మేరకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో చర్చించారు. దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు.మధ్యాహ్నం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి.. అరకు కాఫీతో పాటు ఓ జ్ఞాపికను అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. అమిత్ షాతో సమావేశమై వివిధ అంశాలపై దాదాపు గంట పాటు చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిశారు. చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్‌ను కలిసి.. రాష్ట్ర బ్జడెట్ ప్రతులను ఆమెకు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బ్జడెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి

మొదటిపేజీ తరువాయి...



వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కోరారు. తరవాత మరోమంత్రి నితిన్ గడ్కరీతోనూ భేటీ అయ్యారు. వివిధ రోడ్లకు సంబంధించి సిఎం చర్చించారు.

# అహంకారానికి నిలువెత్తు రూపం జగన్



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, మార్చి5 : అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని అబద్దాలు చెబితే ప్రజలు నమ్మరని అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే నిజాలంటే మేమూ చెబుతామని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు. 'వైకాపాకు ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని నిర్ణయించారు. ఆ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావట్లేదు? ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి సీఎంను కించపరిచేలా మాట్లాడుతారా? ప్రతిపక్ష

మొదటిపేజీ తరువాయి...

హోదా రావాలంటే 10శాతం సభ్యులుండాలి. 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించట్లేదు. పవన్ కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? జగన్‌కు వచ్చింది ఎంత? సీఎం, డిప్యూటీ సీఎంపై జగన్‌వి దిగజారుడు మాటలు మానుకోవాలన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పారు. ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. గత ప్రభుత్వం విధ్వంసం వల్ల ఆదాయం పడిపోయింది. గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన మార్గంలో పెడుతున్నాం' అని లోకేశ్ వివరించారు. 'జగన్‌కు చట్టాలు ఉల్లంఘించటం అలవాటు కాబట్టి.. మేము కూడా చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్టుగా జగన్ వితండ వాదం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మెజారిటీకి భయపడి హడావుడిగా బెంగళూరు నుంచి వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి .. మళ్లీ బెంగళూరురు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. జగన్ 40లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు, ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలి. 40లక్షల ఉద్యోగాల కల్పన జరిగి ఉంటే ఇక నిరుద్యోగ సమస్య ఎక్కడుంటుందని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముంది. మూడు రాజధానులపై జగన్ స్టాండ్ ఏంటో బొత్స ఏం చెప్పగలరా అని ఆక్షేపించారు.

# లెక్కలు తప్పు...అన్నింటా సున్నాలే

మొదటిపేజీ తరువాయి...

అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే మీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకొర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయిచింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు. 18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని అన్నారు. తల్లికి వందనం కోసం మొదటి బడ్జెట్ లో రూ. 5, 386 కోట్లు కేటాయింపులు చేశారు. ఈసారి నెంబర్ మోసంతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఎలాగూ మోసం చేసేది కదా అని ఇలా చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లాడికి కూడా బకాయిలు పెడుతూ.. ఎగనామం పెడుతున్నారు.

చంద్రబాబుకి రైతులను మోసం చేయడం కొత్తేం కాదు రైతు భరోసా పేరిట రైతన్నలను గతంలోనే కాదు.. ఇప్పుడూ మోసం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల సాయం అందిస్తామన్నారు. కిందటి ఏడాది ఎగ్గొట్టారు. ఈసారి కూడా ఆ పని చేస్తే.. రెండు బ్జడెట్‌లకు కలిపి రూ.40 వేలు ఎగనామం పెట్టినట్లు అవుతుంది. దీపం పథకం కింద మరో మోసానికి దిగారు. ఎలాగూ ఎగనామం పెట్టేదే కదా.. మోసమే కదా అని కేటాయింపులు చేసుకుంటూ పోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం.. 50 ఏళ్లు నిండిన వాళ్లకు పెన్షన్‌ల విషయంలో మరో 20 లక్షల మంది జత కావాల్సి ఉంది. రెండేళ్లలో రూ.96 వేల చొప్పున మోసం చేశారు. సూపర్ సిక్స్.. సెవెన్



కింద అన్ని పథకాలకు కలిపి మొత్తం.. దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కిందటి ఏడాది రూ.7 వేల కోట్లు పెడితే.. రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులే రూ.17, 179 కోట్లు మాత్రమే. బాబు షూరిటీ.. మోగ్యారెంటీకి ఇదే నిదర్శనం. వైఎస్సార్సీపీ వాళ్లకు పథకాలు ఇవ్వకూడదని, ఎలాంటి సాయం చేయకూడదని చంద్రబాబు అన్నారు. ఇవ్వకపోవడానికి అదేమైనా మీ బాబుగారి సొమ్మా.అది ప్రజల సొమ్ము.ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది.పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తానని రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఇలా.. బహిరంగంగా మాట్లాడతారా?. ఇలాంటి వ్యక్తి సీఎంగా అర్హుడేనా?.. . ఇలాంటిక్తిని సీఎం స్థానంలో కొనసాగించడం ధర్మమేనా?. అని జగన్ ప్రశ్నించారు. మా హయాంలో సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచాం. మా హయాంలో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. 10 పిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. విద్యారంగంలో కీలక సంస్కరణలు తెచ్చాం. నాడు-నేడు కింద స్కూళ్ల రూపురేఖలు మార్చేశాం. చంద్రబాబు హయాంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యింది. మా హయాంలో 66 లక్షల మందికి పెన్షన్‌లు అందించాం. బాబు పాలనలో 62 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నారు. కొత్తగా ఎవరిని చేర్చకపోగా.. ఉన్నవాళ్లలో 4 లక్షల మంది లబ్దిదారులను తొలగించారు.బడ్జెట్ కేటాయింపుల్లోనూ పెన్షన్ నిధులు తగ్గించేశారు. రూ.15 వేలు ఇస్తామని వాహనమిత్రకు ఎగనామం పెట్టారు. ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు ఇస్తామని మోసం చేశారని జగన్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ క్యాలెండర్ అమలు చేశాం. మా హయాంలో అక్కాచె÷-లలెళ్లకు భరోసా ఉండేది. తమ కాళ్లపై నిలబడేలా అడుగులు ముందుకు వేశాం. ఇప్పుడు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి పథకాలు లేవు. విద్యాదీవెన పథకానికి నిధులు ఇవ్వలేదు. ఫీజులు కట్టలేక పిల్లలు చదువులు వదిలేసే పరిస్థితికి వచ్చారు. ఈ పరిస్థితిపై వైఎస్సార్సీపీ పోరాటం చేయనుంది. మార్చి 12న విద్యార్థులు, తల్లిదండ్రుల సమన్వయంతో వైఎస్సార్సీపీ ఫీజు పోరు ఉంటుంది కూటమి ప్రభుత్వంలో.. వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్య ఇలా అన్ని రంగాలను నాశనం చేశారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేశారు. మేం తెచ్చిన విప్లవాత్మక మార్పులను.. నిర్వీర్యం చేశారు. మిర్చి రైతులను దారుణంగా మోసం చేశారు. సమస్య పరిష్కరించామని అసెంబ్లీలో అబద్దాలు చెబున్నారను. కేజీ మిర్చి కూడా కొనలేదు. ఉద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారు. కోవిడ్‌లాంటి మహమ్మారి టైంలోనూ మెరుగైన జీతాలు.. అదీ సకాలంలో మేం చెల్లించాం. ఇవాళ జీతాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఏటా ఇచ్చే ఇంక్రిమెంట్లను ఎగ్గొట్టారు. ఐఆర్, పీఆర్సీ, పెండింగ్‌బకాయిలు ఇవన్నీ ఇవ్వబోమని చంద్రబాబు ప్రభుత్వం చెబుతోంది. అయ్యా.. పయ్యావులగారూ.. కరోనా టైంలోనూ సాకులు చెప్పకుండా మేం అన్నీ సక్రమంగా నడిపించాం. ఇప్పుడు మీరు ఎగ్గొటడానికి సాకులు వెతుకుతున్నారు. 2014-19కి రూ.4 లక్షల కోట్ల అప్పులు ఉంటే.. 2024 నాటికిరూ.6 లక్షల కోట్ల అప్పు ఉంది. కాగ్ లెక్కలు కూడా ఇదే స్పష్టం చేశాయి. కానీ, రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని ప్రచారం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ అబద్దాలు చెప్పించారు. సాధారణంగా.. బడ్జెట్ గ్లాన్స్‌లో పదేళ్ల కిందట అప్పుల లెక్కలు ఉంటాయి. కానీ, లెక్కలు చూపిస్తే ఎక్కడ దొరికిపోతామోనని మొన్నటి బడ్జెట్ లో అది చూపించలేదు. చంద్రబాబు, ఆయన మనుషుల జేబుల్లోకి డబ్బులు వెళ్తున్నాయి. ఆర్థికవేత్తల అంచనాకి కూడా అందకుండా చంద్రబాబు ప్రజలపై బాదుడు బాదబోతున్నారు. అయ్యా స్వామి.. ఏంది ఈ మోసాలు?.. బడ్జెట్ అంతా అంకెల గారడీ.. దీనిని పట్టుకుని బాహుబలి బడ్జెట్ అనడం వాళ్లకు మాత్రమే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొంత ఆదాయం ఏకంగా 9.5 శాతం పెరిగిందని చంద్రబాబు చెబుతున్నారు. ఎ కానీ, కాగ్ నివేదిక చూస్తే.. ఎస్ఓఆర్ తగ్గింది. చంద్రబాబు వచ్చాక ఆదాయం తగ్గింది. రాష్ట్ర సొంత ఆదాయం ఎస్ఓఆర్ పెరగలేదు. అది పెరగకపోగా, చాలా తగ్గింది. మూల ధన వ్యయం కూడా దారుణంగా తగ్గింది. ఇలాంటి పరిస్థితులున్నా, చంద్రబాబు ఏమంటున్నాడు. జీఎస్డీపీ 12.94 శాతం నమోదు అవుతుందని చెబుతున్నాడు. ఎలా సాధ్యం?. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ ఏడాది బడ్జెట్ రూ.3,22,359 కోట్లు ఎలా సాధ్యం? ఇది అంకెల గారడీ కాదా?. పైగా దీన్ని బాహుభలీ బడ్జెట్ అనడం మీకే చెల్లిందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ విజయంతో ప్రజల్లో తమకు సానుకూలత ఉందన్న కూటమి ప్రభుత్వ వాదనపై జగన్ స్పందించారు. ప్రపంచ చరిత్రలో ఎమ్మెల్సీ ఫలితాల్లో రిగ్గింగ్ చేసేవాళ్లను ఎక్కడా చూడలేదు. ఫస్ట్ టైం ఇక్కడే చూశా. అయినా ఉత్తరాంధ్ర స్థానంలో టీచర్లు కూటమికి బాగా బుద్ధి చెప్పారు. అక్కడ రిగ్గింగ్ కుదరదు కాబట్టి ఓడిపోయారు అసెంబ్లీలో రెండే పక్షాలు ఉన్నాయి.. ఒకటి అధికారం.. మరొకటి ప్రతిపక్షం . ప్రధాన ప్రతిపక్ష హోదా మాకు కాకుంటే ఇంకెవరికి ఇస్తారు . రెండు వైపులా మీరే కొడతామంటే.. ఇదేమైనా డబుల్ యాక్షన్ సినిమానా? గతంలో టీడీపీ నుంచి ఐదుగురు మా వైపు వచ్చారు. మరో పది మందిని లాగుదామంటే నేనే వద్దన్నా.. ఏం మాట్లాడతావో మాట్లాడు.. నేను వింటా అని చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా ఇచ్చా. ఇదే ఆయనకు నాకు తేడా మైక్ ఇస్తేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. అది ఇవట్లేదు కాబట్టే ఇలా మీడియా ముందుకు రావాల్సి వస్తోందని అన్నారు. టీడీపీ తర్వాత జనసేన అతిపెద్ద పార్టీ అని.. కాబట్టి తాము ఉండగా ఈ ఐదేళ్లు వైఎస్సార్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా రాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారని మీడియా ప్రతినిధులు జగన్ వద్ద ప్రస్తావించారు. పవన్ కల్యాణ్ అనే వ్యక్తి కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ. జీవిత కాలంలో ఒక్కసారి ఆయన ఎమ్మెల్యే అయ్యారు అని జగన్ సెటైర్ వేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షం వర్షన్ వినిపించే అవకాశం లేకపోవటంతో.. తమ వైపు నుంచి ప్రజలకు వివరించటం కోసమే ఈ సమావేశం అని తెలిపారు.

చేస్తోంది. 2011 జనాభా లెక్కలు తీసుకుంటే, అప్పటికీ ఇప్పటికీ దక్షిణాదిలో జనాభా తగ్గింది. ఈ లెక్కన సీట్లు పెరగాల్సింది పోయి తగ్గే ప్రమాదం ఉంది. ఇదే విషయమై ప్రధానంగా తమిళనాడు సిఎం స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా పిల్లలను కనాలని నవదంపతులకు పిలుపునివ్వడం కూడా జరిగింది. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఈ పునర్విభజన రాజకీయ విభజనగా మారడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని 82వ అధికరణం ప్రకారం ప్రతి పదేళ్లకు ఒకసారి జనాభా లెక్కలు జరిపించాలి. మార్పులు చేర్పులను బట్టి చట్టసభల నియోజకవర్గాల సంఖ్యలు, హద్దులు సవరణలు చేయాల్సి వుంటుంది. ఎందుకంటే జనాభా అధికంగా వున్నా తక్కువగా వున్నా అన్ని రాష్ట్రాల్లోనూ ఓటుకు ఒకే విలువ వుండాలి. ఎమర్జన్సీలో తెచ్చిన 42వ రాజ్యాంగ సవరణలో నియోజకవర్గాల పునర్విభజన స్తంభింపచేశారు. ఆ సమయంలోనే జనాభా నియంత్రణపై ప్రత్యేక కేంద్రీకరణ పెట్టారు. జనాభాను తగ్గించే చర్యల కోసం రాష్ట్రాలను ప్రోత్సహించారు. అప్పటికి దక్షిణాది రాష్ట్రల్లో 6 నుంచి 10 శాతం పెరుగుదల వుంటే ఉత్తరాదిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, యు.పి, బీహార్ లలో 12 నుంచి 15 శాతం వుండింది. కనుక జనాభా నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలనీ ఇరవయ్యేళ్ల తర్వాతనే పునర్విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమయంలో జనాభా తగ్గితే సీట్లు తగ్గించడం సరికాదు గనక పార్లమెంటు స్థానాల సంఖ్యను 2001 వరకూ స్తంభింపచేశారు. అందువల్ల సీట్ల స్వరూపంలో అనేక మార్పులు జరిగినా మొత్తం ఎంపిల సంఖ్యలో మార్పు రాలేదు. సరిహద్దుల మార్పు తప్ప ఆ యా రాష్ట్రాల వారీగా వున్న సీట్ల సంఖ్యలో మార్పు లేకుండా నియోజకవర్గాల పునర్వి భజన పక్రియను 2026 వరకూ వాయిదా వేస్తూ 2002 రాజ్యాంగ సవరణ చట్టం తీసుకొచ్చారు. దీంతో ఇప్పటి వరు ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంది. ఈ సమయంలో గందరగోళం చెలరేగుతోంది. ఉన్నసీట్లు తగ్గిస్తే తమకు పార్లమెంటులో పట్టు లేకుండా పోతోందన్న ఆందోళన మొదలయ్యింది. నిజానికి ఇదో కీలకమైన అంశం. విధాన నిర్ణయం కూడా. ఇలాంటి కీలకాంశాలపై పారదర్శకంగా సమగ్రంగా చర్చ జరగాలి. దక్షిణాది నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్న వేళ కేంద్రం మాత్ర స్పష్టమైన ప్రకటన చేయడం లేదు. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా చూడడం కేంద్ర ప్రభుత్వ విద్యుక్త ధర్మం. ఎలాగూ దక్షిణాదితో వచ్చే లాభం లేదు కనుక సీట్లు తగ్గిస్తేనే మంచిదన్న కుత్సిత ఆలోచన ఏదైనా ఉందా అన్న అనుమానాలు కూడా వస్తున్నాయి. అధ్యక్ష తరహాను తలపించే విధంగా కేంద్రీకృత పెత్తనానికి బిజెపి యత్నిస్తోందని అనేక ఆరోపణలు సైతం ఉన్నాయి. అదే సమయంలో అంతా రాజ్యాంగబద్ధంగా పద్ధతి ప్రకారమే జరగడానికి చర్యలు అవసరం. నియోజకవర్గాల పునర్విభజన సరికొత్త సవాళ్లకు దారితీస్తున్నది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కల తర్వాత జరగాల్సిన పునర్విభజన అనేక కారణాల వల్ల సందేహాస్పదమై పోయింది. దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గిపోతుందనీ, ఒకవేళ పెంచినా వాటి వాటాగా రావలసిన పెరుగుదల రాదనీ స్టాలిన్ విమర్శ చేస్తున్నారు. అయితే హోం మంత్రి అమిత్ షా ఎవరి సీట్లూ తగ్గబోవని ప్రకటించారు. అసలు పునర్విభజన ఏ ప్రాతిపదికపై జరుగుతుందో చెప్పాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా కోరుతున్నారు. దక్షిణాదిపై బిజెపి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా అమిత్ షా హామీలను నమ్మలేమని వ్యాఖ్యానించారు. దక్షిణాది రాష్ట్రాల నోరు నొక్కేందుకు పునర్విభజన అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ పునర్విభజన ఏ ప్రాతిపదికన జరుగుతుంది, ఇప్పుడున్న సీట్లు ప్రస్తుత జనాభా ప్రకారమే వుంటాయా అని ఆయన ప్రశ్నించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ కూడా కేంద్రం అందరితో చర్చించి అడుగు వేయాలనీ, సందేహాలు తొలగించాలని వ్యాఖ్యానించారు. అయితే జమిలి ఎన్నికల బిల్లుతో ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సిద్ధం అవుతున్న వేళ ఈ ఆందోళనపై స్పష్టత రావాల్సి ఉంది. 1976 తర్వాత కాలంలో దక్షిణాది రాష్టాలైన్ర కేరళ, తమిళనాడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తర్వాత ఎ.పి, తెలంగాణలు జనాభా తగ్గింపులో గణనీయమైన ప్రగతిని సాధించాయి. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 2001 నాటికే 2.0గా వుంది. అంటే జనాభా స్థిరీకరణ దశకు చేరిందని అంచనా వేశారు. అమిత్ షా ప్రకటనను బట్టి చూస్తే 2026లో ఈ పక్రియ చేపట్టడం తథ్యంగా కనిపిస్తుంది. అయితే ఇప్పుడు కేవలం జనాభాను బట్టి సీట్లు నిర్ణయించేట్టయితే తక్కువ జనాభా వున్న దక్షిణాదిన సీట్లు తగ్గితే ఇప్పటికే చాలా ఎక్కువగా వున్న యు.పి, బీహార్ వంటి వాటికి ఇంకా పెరుగుతాయి. సగటు జనాభాను చూస్తే వేరే తేడాలుంటాయి. ఉదాహరణకు నాలుగు కోట్ల జనాభా వున్న తెలంగాణకు 17 లోక్‌సభ సీట్లున్నాయి. 12.6 కోట్ల జనాభా వున్న బీహార్‌కు 40 సీట్లున్నాయి. సగటున తెలంగాణకు 23 లక్షల మందికి ఒక సీటు వుంటే బీహార్‌లో సగటున 32 లక్షల మందికి ఒక సీటు వున్నట్టు లెక్క. అందులోనూ జనాభాను బట్టి దామాషా ప్రాతిపదికన పెంచేట్టయితే ఆ ఫార్ములాను బట్టి ఈ తేడా ఇంకా విపరీతంగా మారొచ్చు. సాంకేతికంగానేగాక రాజకీయంగానూ ఈ మార్పులకు చాలా ప్రభావం వుంటుంది. బిజెపి ఎన్నిఎత్తులు వేసినా దక్షిణాదిన స్వంతంగా అధికారంలోకి వచ్చేంతగా బలం పెంచుకోవడంలో సఫలం కాలేకపోయింది. కర్ణాటక మినహా ఇతర చోట్ల ప్రత్యక్ష, పరోక్ష మిత్రులపైనే ఆధారపడి వుంటున్నది. ఇలాంటి సమయంలో పునర్విభజన పేరిట ఉత్తరాదిన సీట్లు పెంచి దక్షిణాదిన తగ్గించేలా రాజకీయ ఎజెండాతో ముందుకు పోతుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.



మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్ధించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

నెట్టింట వైరల్‌గా మారింది. మణి శంకర్ గతంలోనూ సొంత పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో తన ఎదుగుదలకు, పతనానికి 'గాంధీ కుటుంబమే' కారణమన్నారు. పదేళ్లలో పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీతో ఒక్కసారి కూడా సమావేశం అయ్యేందుకు అవకాశం ఇవ్వలేదన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో కూడా ఒకటి, రెండు సార్లు మాత్రమే భేటీ అయినట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో చిన్న నేతలకు సరైన గుర్తింపు ఉండదన్నారు. నాడు ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఆయన పార్టీ మారబోతున్నారంటూ ఊహాగానాలు కూడా వచ్చాయి. ప్రస్తుతం మరోసారి ఆయన వివాదస్పద వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టినట్లయింది.

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

మొదటిపేజీ తరువాయి...

నల్లగొండ, మార్చి5: నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్టకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు. కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమికి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ



ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సెర్బియా పార్లమెంటులో పొగబాంబులతో రణరంగం




ఈ ఘర్షణలో ముగ్గురు ఎంపీలకు గాయాలయ్యాయని, ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు వెల్లడించారు.

వివరాల్లోకి వెళితే.. సెర్బియాలోని నోవీసాడ్ నగరంలో గత నవంబర్‌లో ఓ రైల్వే స్టేషన్ ముఖద్వారం పైకప్పు కూలి 15 మంది మృతి చెందారు. అప్పటి నుంచి విద్యార్థులు చేపట్టిన అవినీతి నిర్మూలన ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. విద్యార్థుల ఉద్యమానికి మేధావులు, న్యాయమూర్తులు, రైతులు, న్యాయవాదులు, నటులు సహా అనేక రంగాలకు చెందిన వారు మద్దతు పలికారు. ఈ నేపథ్యంలో ఉద్యమ తీవ్రతకు తలొగ్గిన ప్రధాన మంత్రి మిలోస్ వుచెవిచ్ ఇటీవల రాజీనామా చేశారు.

మొదటిపేజీ తరువాయి...

ప్రధాన మంత్రి రాజీనామాను 30 రోజుల్లో ఆమోదించి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం లేదా మధ్యంతర ఎన్నికలు జరిపించడమా అనేది తేల్చాల్సి ఉంది. అయితే పార్లమెంటులో ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదు. మరోపక్క పార్లమెంటులో యూనివర్సిటీ విద్యకు నిధులు పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుపై చర్చ జరిగింది. దీనిపై ఓటింగ్ సమయంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో అనేక నిర్ణయాలను ఆమోదించే యోచనలో అధికార పార్టీ ఉందని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు నిరసన చేపట్టాయి. ఇది చట్ట విరుద్ధమని, ప్రధాని మిలోస్ రాజీనామాను వెంటనే ఆమోదించాలని విపక్షాలు పట్టుబట్టాయి. బ్యానర్లు చేబూని నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. ఈ తరుణంలో పార్లమెంటు లోపల స్మోక్ బాంబులు విసరడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఘటనలో ముగ్గురు సభ్యులు గాయపడ్డారు. ఈ పరిణామాలపై స్పీకర్ బ్రనాబిక్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షాలను ఉగ్రవాద ముఠాలుగా అభివర్ణించారు.

## వివేకా హత్యకేసు సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతి

కడప, యదార్థవాది ప్రతినిధి, మార్చి5: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతి చెందారు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ బుధవారం కన్నుమూశారు. 85 ఏళ్ల రంగన్న వయసు రీత్యా పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇవాళ మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురవడంతో పోలీసులు రంగన్నను ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. 2019 మార్చి 15న పులివెందులలో వివేకానందరెడ్డి హత్యకు గురైన విషయం విదితమే. అప్పట్లో వివేకా ఇంటి వద్ద వాచ్‌మెన్‌గా పని చేసిన రంగన్న సీబీఐకి వాంగ్మూలం ఇస్తూ పలు కీలక అంశాలు బయటపెట్టారు. హత్య కేసులో కీలక సాక్షిగా నమోదు చేసిన సీబీఐ ఛార్జిషీట్‌లో సైతం పలు అంశాలు పేర్కొంది. కేసు విచారణ సమయంలో కీలకంగా ఉపయోగపడే రంగన్న మృతి చెందడం తీవ్ర చర్చనీయాంశమైంది.

# విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మా సేవలు

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మాస్యూటికల్స్ చేసే సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయం, అమోఘం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సువెన్ ఫార్మా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ ) లో భాగంగా అక్షర ఫౌండేషన్ ద్వారా సువెన్ ఫార్మా పరిసర ప్రాంత విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సువెన్ ఫార్మా కంపెనీ ఎన్నో మెడికల్ క్యాంపులు, మంచినీటి సౌకర్యాలను కల్పించిందని వివరించారు. విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడవద్దు అనే ఉద్దేశంతో, పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకోవాలని సదాశయంతో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా చెక్కుల పంపిణీ చేపట్టడం హర్షనీయమన్నారు. అన్నారు. సూర్యాపేట లో షీ టీం, భరోసా సెంటర్ ను సువెన్ ఫార్మా ఏర్పాటు ఎస్పీ గుర్తు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సువెన్ ఫార్మా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు కూడా చేపట్టడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సూర్యాపేట పురపాలక సంఘ పరిధిలోని ఉన్నత పాఠశాలలో జాన్యా ఫౌండేషన్ ల్యాబ్ ఇన్ బాక్స్ ద్వారా మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర విభాగాలలో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ విద్యా విధానాన్ని సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో అందిస్తున్నామని వివరించారు. అగస్య ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ ల్యాబ్ తో పాఠాలను ప్రయోగాత్మకంగా ఉన్నత పాఠశాలలో సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా వివరిస్తూ భవిష్యత్తులో సైన్స్ పై విద్యార్థులు పట్టు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మూఢనమ్మకాల పట్ల విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నామని, శాస్త్రీయ భావనలు పెంపొందించడానికి పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సువెన్ ఫార్మా పరిసర ప్రాంతాలలో




పేద గిరిజన విద్యార్థులలో డ్రాపౌట్స్ ను తగ్గించి ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు బూట్లు, టైలు, బెల్టులు, బ్యాగులు, నోటు పుస్తకాలు చెప్పారు అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావు, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ కుమార్ రెడ్డి, సువెన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, మహేష్, వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గద్వాల, యదార్ధవాది ప్రతినిధి, మార్చి 5: ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా బుధవారం పరీక్షా కేంద్రాలుగా ఉన్న జిల్లా కేంద్రం లోని జ్ఞాన ప్రభ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల లను జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు సందర్శించారు.అందులో భాగంగానే ఆయా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు , విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఎస్పికి వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి భద్రత ఏర్పాట్లు, పరీక్షా అనంతరం ఎస్కార్ట్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పి తెలిపారు. ఈ సందర్భన లో డి .ఎస్పి శ్రీ వై మోగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు,గద్వాల్ సిఐ టి.శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్సై కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 25 శాతం రాయితీ

## కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థల) (రెవెన్యూ )అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ అనధికార లే ఔట్ల క్రమ బద్ధికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31వ తేదీ లోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలందరికీ ఈ అవకాశం తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులతో తెలుపుతూ, ఎల్.ఆర్.ఎస్ %-% 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని. గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమ బద్ధీకరణ అవ్వడం జరిగింది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు క్రమ బద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ ఆర్ వినియోగించు కొని 25% రాయితీ పొందాలన్నారు. 2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభ మైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు ఫీజు వేస్తారు. దీంతో ఎల్ఆర్ఎస్లో దరఖాస్తు చేసుకున్న వారికి లాభం జరుగుతుంది. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు. అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఏమైనా అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబందిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని, జిల్లాలోని అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ పురుషోత్తం, డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయి కిరణ్, మునిసిపాలిటీల కమిషనర్లు, మండలాల డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ అనాలని టీచర్ వేధింపులు..

## నిట్టూరు జడ్పీ పాఠశాల ఎదుట విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆందోళన



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: పెద్దపల్లి జిల్లాలోని నిట్టూరు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు లింగమల్ల శంకర్ అరాచకాలు వెలుగులోకి వచ్చాయి. అతను విద్యార్థులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా.. జైమ్ అనాలని హుకుం జారీ చేశాడు. అంతటితో ఆగకుండా రాత్రిపూట విద్యార్థుల దగ్గరకు వెళ్లి తెల్ల కాగితాలపై సంతకాలు కూడా చేయించుకున్నారు. దీంతో అసహనానికి గురైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. స్కూల్ ఎదుట బైఠాయించి.. శంకర్ సార్పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆందోళన సంగతి తెలియగానే ఎస్సై లక్ష్మణ్రావు పాఠశాల వద్దకు వెళ్లారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పే ప్రయత్నంచేశారు. చివరకు కలెక్టర్, డీఈవోలను పాఠశాలకు తీసుకురావాలని వారు చేసిన డిమాండ్ను ఒప్పుకోవడంతో వారు ఆందోళన విరమించారు. ఎస్సై ఇచ్చిన సమాచారంతో డీఈవో మాధవి నిట్టూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వచ్చారు. ఘటనపై విచారణ చేపట్టి.. విద్యార్థుల నుంచి వివరాలను సేకరించారు. ఈ క్రమంలో లింగమల్ల శంకర్ చేస్తున్న అరాచకాలను డీఈవోకు విద్యార్థులు వివరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ లింగమల్ల శంకర్ను బడిలో నుంచి తీసేయాలని అప్పుడే బడికి వస్తామని విద్యార్థులు తెగేసి చెప్పారు. ఇదిలా ఉంటే నిట్టూరు జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోందని కూడా తెలుస్తోంది. వారం రోజుల కిందట అదే పాఠశాలకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులపై లింగమల్ల శంకర్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. సదరు ఉపాధ్యాయులు కూడా శంకర్పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలు పెట్టిన కేసులపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై లక్ష్మణ్రావు తెలిపారు. అయితే ఆ కేసులకు సంబంధించిన వివరాలను మాత్రం చెప్పేందుకు ఎస్సై నిరాకరించారు.

# మంథనిలో ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## -భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు





మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం మంథనిలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సెంటర్ లో 184 మంది విద్యార్థులకు గాను18 మంది గైహాజరు కాగా 166 మంది పరీక్షల ను రాశారు. అదే విధంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సెంటర్ లో 153 మందికి గాను 6 గైహాజరు కాగా 147 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఈ పరీక్షలను నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలను మంథని సీఐ రాజు, ఎస్ఐ రమేష్ లు పరిశీలించారు.

# తరాలు మారినా మారనిది స్నేహమే...



భద్రాద్రి కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: స్నేహం ఎంతో మధురమైనది. స్నేహానికి లింగ వయోభేదం ఉండదు. ఎన్ని తరాలు మారినా మారనిది స్నేహం ఒక్కటే. అందుకే 1990 -91 వ సంవత్సరంలో 10 వ తరగతి చదివిన మిత్ర బృందం స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ బాల్య మిత్రుడికి అండగా నిలిచారు. వివరాల్లోనికి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మారుమూల గిరిజన ఉంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్ప ముత్తయ్య కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలి బూడిదయయింది. దీనికి తోడు రెండు నెలల క్రితం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఒక యాక్సిడెంట్ లో కాలు విరిగింది. దాంతో అతడు పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. రేక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద యొక్క హీన స్థితిని చూసి చలించిన మిత్రబృందం మేమున్నామంటూ ముందుకు వచ్చారు. బాల్య మిత్రుడికి తక్షణ సాయంగా 25 వేల రూపాయలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు రేకులు, సిమెంటు, సిమెంటు స్తంభాలు అందించి స్నేహమంటే ఇదేరా అంటూ 1990-91 పదవ తరగతి మిత్రబృందం ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన ఆ మిత్ర బృందానికి గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు పున్నం రామకృష్ణ ఎడారి సత్యనారాయణ హర్షవర్ధన్ వందే త్రిమూర్తులు గుంటుపల్లి రవి కొంగూరి వెంకటేశ్వర్లు దొమల రాజేశ్వరి సమంతకమణి తడికల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వికాసిత్ భారత్ జాతీయ యూత్ పార్లమెంటు పోస్టర్ విడుదల




గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా స్థాయి "వికసిత్ భారత్ జాతీయ యూత్ పార్లమెంటు 2025" పోస్టర్ విడుదల కేంద్ర యువజన సర్విస్ వారు దేశ వ్యాప్తంగా 300 కాలేజీలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఉద్దేశించిన జిల్లా స్థాయి (పెద్దపల్లి %ఆ% మంచిర్యాల) "వికసిత్ జాతీయ యూత్ పార్లమెంటు %-% 2025" కార్యక్రమం నిర్వహణలో భాగంగా అధిక సంఖ్యలో యువత పేరు నమోదు చేసుకునేందుకు వీలుగా ప్రచార పర్వంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓఝా, నోడల్ ఆఫీసర్ ఏ సాంబశివ రావు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులతో కలిసి తేదీ: 05 -03-2025 న కరపత్రాలను, వాల్ పోస్టర్లను మరియు బ్యానర్లను విడుదల చేశారు. జాతీయ యువ పార్లమెంటు %-% 2025 నిర్వహణ లో మొదటి దశ అయిన జిల్లా స్థాయి పోటీలో పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లా నుండి మరియు మంచిర్యాల జిల్లానుండి అధిక సంఖ్యలో విద్యార్థులు మై భారత్ పోర్టల్ లో ఒక నిముషం నిడివి కలిగిన వీడియో అప్లోడు చేసి పేరు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ పిలుపు నిచ్చారు. ప్రచారంలో భాగంగా విద్యార్థులలో జాతీయ యువ పార్లమెంట్ %-% 2025 కార్యక్రమం పై అవహగహన కల్పించడానికి అధ్యపకులతో కూడిన రెండు ప్రచార బృందాలను ఏర్పాటు చేశారు. నోడల్ జిల్లా పెద్దపల్లి పరిధిలో ఒక జె. ఎన్. టి. యు. కాలేజీ, ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ, ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఒక యూనివర్సిటీ పి. జి. కాలేజీ, మూడు ప్రభుత్వ డిగ్రీ కోలేజీలు, ఏడు ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లని కలుపుకొని మొత్తం 14 కళాశాలల విద్యార్థులను కలిసి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి డా. యం. నరేష్ బృందాన్ని నియమించారు. అసోసియేట్ జిల్లా మంచిర్యాల పరిధిలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఒక గురుకుల డిగ్రీ కాలేజీ, నాలుగు ప్రభుత్వ డిగ్రీ కోలేజీలు, దాదాపు ఏడు ప్రైవేట్ డిగ్రీ కాలేజీ లని కలుపుకొని మొత్తం 13 కాలేజీల విద్యార్థులను కలిసి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించడానికి లెఫ్ట్ నెంట్ బి. తిరుపతి బృందాన్ని నియమించారు. నియమించిన రెండు ప్రచార బృందాలు వారికి చూసించిన కాలేజీలను సందర్శించి "వికసిత్ భారత్ జాతీయ యూత్ పార్లమెంటు %-% 2025" కార్యక్రమంలో పాల్గొనడానికి కావలసిన అర్హతలు (18-25 సంవత్సరాలు), మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకోవడానికి చివరి తేదీ (09-03-2025, జిల్లా స్థాయిలో పాల్గొనడానికి ఎంత మందిని సెలెక్ట్ చేస్తారు (150 మంది) మరియు అందులో నుండి రాష్ట్ర స్థాయికి ఎంత మందిని (10 మంది) సెలెక్ట్ చేస్తారో వివరించి చెప్పి, జిల్లా స్థాయి పోటీలు రెండు రోజుల పాటు అనగా మార్చి నెల 16 మరియు 17 వ తేదీలలో జరుగుతాయని, అందులో పాల్గొనడానికి పేరు నమోదు పక్రియను సులువు గా అర్థం చేసుకోవడం కోసం కర పత్రాలను, పోస్టర్లను అందజేస్తారు. మోదు ప్రక్రియలో సహాయం కోసం 83419 99701 (డా. యం. నరేష్, ఎన్. ఎస్. ఎస్. పీవో), 73868 62488 (డా. డి. కిరణ్మయి, ఎన్. ఎస్. ఎస్. పీవో), 94405 87441 (ఎన్. సీ. సీ ఆఫీసర్ బి తిరుపతి) సాయంత్రం 4:30 వరకు నందు సంప్రదించగలరని ప్రిన్సిపల్ తెలియజేశారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



కమాన్పూర్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: కమాన్ పూర్ ( గుండారం) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు మరియు హిందీ, పరీక్షలు జరగగా మొత్తం 73 మందికి గాను 72 మంది విద్యార్థులు హాజరుకాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు గాను చీఫ్ సూపర్డెంట్ గా కాశీ మల్ల సుధాకర్ డిపార్ట్మెంటల్ అధికారిగా నరహరి వ్యవహరించారు. మొదటిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

# సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలి



మణుగూరు, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేసేందుకు అధికారులు, సిబ్బంది కలిసి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. నాగలక్ష్మి సూచించారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి, మండల అభివృద్ధి కార్యాలయం ద్వారా అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అభివృద్ధికి సంబంధించి అనేక అంశాలపై సమీక్ష నిర్వహించి, సంక్షేమ పథకాలు అమలు చేయుటకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, పంచాయితీ రాజ్ ఏఈ రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు




పినపాక, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మండలంలోని గోత్తికోయ వలస ఆదివాసి గ్రామాలైన మల్లారం, మద్దులగూడెం, ఎర్రకుంట, చింతలపాడు, సుందరయ్య నగర్ తో పాటు పలు ప్రాంతాలలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్లు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. తాజాగా వెలసిన పోస్టర్లు మావోయిస్టులకు వ్యతిరేకంగా ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో ఉండటం గమనార్హం. "శాంతియుత జీవనం మన హక్కు" "అనుమానితుల సమాచారం ఇద్దాం - పోలీసులకు సహకరిద్దాం" "మావోయిస్టులు వద్దు - అభివృద్ధి ముద్దు" అంటూ పేర్కొన్న పోస్టర్లు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం దర్శనమిచ్చాయి. అయితే ఈ పోస్టర్లు 'తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్' పేరుతో వెలవడంతో మండలం లో సంచలన చర్చనీయాంశం గా మారింది. ఇన్నాళ్ళు గుంభనంగా ఉన్న ఏజెన్సీ గ్రామాల్లో పోస్టర్లు వెలవడంతో వలస ఆదివాసి గ్రామాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి.

రెబ్బెన, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభు మహంకాళి ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ కు క్రేజీ స్టార్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం తో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆలయ ప్రధాన అర్చకుడిగా దేవుడి సేవ చేసుకుంటూ మరొకవైపు సమాజ సేవ చేస్తూ ప్రశంసలు మన్ననలు పొందుతున్నాడు. దేవర వినోద్ చేస్తున్న సేవలను గుర్తించిన క్రేజీ స్పోర్ట్స్, డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్రేజీ స్టార్ ఆఫ్ ద ఇయర్ అవార్డును మందమర్రి పట్టణంలో అందించారు. దేవర వినోద్ కు ప్రతి సంవత్సరం నిరుపేదలకు వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం తోపాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మందులు పంపిణీ చేయడం, ఉచిత పరీక్షలు , ఆపరేషన్లు , ఉచిత చర్మ, దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాడు. గత పది సంవత్సరాలుగా నిరంతరం సామాజిక సేవలో పాల్గొంటున్న దేవర వినోద్‌కు పలు స్వచ్ఛంద సంస్థలు అవార్డులు అందించి సత్కరించాయి. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు అమ్మ దయతో చేస్తూనే ఉంటానని దేవన వినోద్ నమస్తే తెలంగాణతో అన్నారు.

## పోలీసుల ఔదార్యం..

### ఇంటర్ విద్యార్థిని సకాలంలో పరీక్ష కేంద్రానికి తరలింపు




జనగామ, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: పోలీసులు(అందరు క్రౌర్యంగా ఉండరని, వారిలో సైతం మానవత్వం ఉంటుందనే సంఘటనలు పలు మార్లు రుజువు అవుతుంటాయి. ఖాకీలంటే కాఠిన్యమే కాదు, కరుణను సైతం పంచుతారనే ఉదంతం జనగామలో చోటు చేసుకుంది. పోలీసులు సకాలంలో విద్యార్థినిని పరీక్ష కేంద్రానికి చేర్చి శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు హాజరు కావాల్సిన ఓ విద్యార్థిని జనగామ అర్బన్ పోలీసులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. సునీత అనే ఫస్టియర్ విద్యార్థిని పొరపాటున తను పరీక్ష రాయాల్సిన సెంటర్‌కు బదులు మరొక సెంటర్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ప్రెస్టన్ కాలేజీ వద్ద విద్యార్థిని సునీత కంగారు పడుతున్న తీరును గమనించిన సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు సదరు విద్యార్థినిని సకాలంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీ సెంటర్ కు పోలీసు వాహనంలో చేర్చారు. పోలీసులు స్పందించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. కాగా, ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే సెంటర్‌లోకి అనుమతిస్తారు. విద్యార్థులు ఉదయం 8:45 గంటలలోపు సెంటర్‌లో ప్రవేశించడం ఉత్తమమని అధికారులు సూచించారు. ఆలస్యంగా వచ్చే వారిని అంటే 9:05 గంటల తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించరు. బుధవారం ఫస్టియర్ విద్యార్థులకు రెండోభాష పేపర్-1కు పరీక్ష నిర్వహిస్తారు. గురువారం సెకండియర్ విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్‌లో 4,88,448 విద్యార్థులు, సెకండియర్‌లో 5,08,523 విద్యార్థుల చొప్పున 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. వీరిలో గతంలో ఫెయిలైన 67,735 మంది విద్యార్థులు కూడా పరీక్షలకు హాజరుకాబోతున్నారు. పరీక్షల కోసం 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్కాడ్, 124 సిట్టింగ్ స్కాడ్‌లకు విధులు కేటాయించారు. ఇంటర్‌బోర్డు అబ్జర్వర్లను (పరిశీలకులు) సైతం రంగంలోకి దించనున్నది.

## డిలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం : విజయ్



చెన్నై, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: డిలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుం ది.. దీన్ని ఎంతమాత్రం అంగీకరించం అని ప్రముఖ నటుడు విజరు, తమిళగ వెట్రి కళగం (టివికె) అధినేత విజయ్ అన్నారు. తాజాగా డిలిమిటేషన్‌పై విజరు స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన జరిగితే.. పార్లమెంటులో దక్షణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. దీన్ని ఎంతమాత్రం అంగీకరించం అని ఆయన స్పష్టం చేశారు. గత 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించాయి. అలాంటప్పుడు ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలు విభజించడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని విజయ్ డిమాండ్ చేశారు. డిలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజకవర్గాల సంఖ్య తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఆ సంఖ్య పెరిగినా సహించేది లేదని తేల్చి చెప్పారు. అలాంటి పరిస్థితిని తమ పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తుందని.. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతామని విజయ్ స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ జనాభా ఆధారంగా డిలిమిటేషన్‌ను వద్దని, కేంద్రం జనాభా ఆధారంగా డిలిమిటేషన్ ప్రక్రియను మొదలుపెడితే ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు..

### పట్టించుకోని అధికారులు



గంగాధర, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: గంగాధర మండలంలోని లక్ష్మీదేవి గ్రామంలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు. గ్రామంలో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నా గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపిస్తున్నాయి. గ్రామాల్లో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలను ఆర్పేది ఎవరి బాధ్యత అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీలకు వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. ఈ భారం అంతా ప్రజల మీద పడుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. కొసమెరుపుగా లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉన్న వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నా గాని పట్టించుకోవడం లేదు గ్రామ పంచాయతీ సిబ్బంది.

## మానుకోటలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..



మహబూబాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం మార్చి 8న నిర్వహించే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నలంద గార్డెన్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులుగా సాదుల సరిత, ఓబిలి శెట్టి శ్రీలత తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంబోలా ఆటలు, జబర్దస్త్ టీం, ప్రతి వన్ అవర్ కు లక్కి డ్రా , ఇతర గ్రూప్ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత సుధాకర్ శాస్త్రి, కైరం కొండ లలిత, శాంతి అయ్యగారు, ఉమా రాధిక, పరకాల శ్రీదేవి, కొల్లేరు అలివేణి, సరిత, శ్రీలత, శ్రీ వాణి, పద్మ, తదితరులు ఉన్నారు.

నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: ఆ జిల్లా బీఆర్ఎస్‌కి కంచుకోట. కానీ ఇప్పుడు ఆ జిల్లాలో పార్టీ క్యాడర్‌కి ధైర్యం చెప్పే బాస్ కరువయ్యాడట. గత 10 ఏళ్లలో 8 నుంచి 9 ఎమ్మెల్యే స్థానాలు గెలుచుకున్న గులాబీ పార్టీ పరిస్థితి అక్కడ అంత దయనీయంగా ఎందుకు తయారైంది? ఆ జిల్లాలో మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు ఎందుకు ముఖం చాటేస్తున్నారు?. పార్టీ అధినేత ఆదేశాలను సైతం ఎందుకు పట్టించు కోవడం లేదునిజామాబాద్ జిల్లాలో తాజా మాజీ ఎమ్మెల్యేల తీరు పై.. గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కష్ట కాలంలో ఉంటే.. నేతలు నియోజకవర్గానికి ముఖం చాటేస్తుండటం కార్యకర్తలకు మింగుడు పడటం లేదంట. ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిస్తే జిల్లాలో సగానికి పైగా నియోజకవ ర్గాల్లో అసలుఉలుకు పలుకే ఉండటంలేదంట. బాల్కొండ లో మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడపాదడపా నియోజకవ ర్గంలో పర్యటిస్తూ క్యాడర్‌ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అయినట్లే అంటున్నారట. బాన్సువాలో మాజీ మంత్రి, మాజీ స్పీకర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అధికార పార్టీలో చేరి కారు టైర్లను పంచర్ చేశారు. దాంతో అక్కడ గులాబీ పార్టీకి లీడర్ లేకుండా పోయాడు. ఆర్మూర్‌లో మొక్కుబడిగా కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ [illegible] నిర్వహించే దిక్కు లేకుండా పోయిందంట. జామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో పార్టీ దాదాపుగా ఖాళీ అయ్యిందట. మొన్నటి వరకు మేయర్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగినప్పుడు అంతో ఇంతో హడావుడి కనిపించేది. అయితే కౌన్సిల్ కాలం చెల్లి మేయర్ పదవీ కాలం అయిపోవడంతో అర్బన్‌లో పార్టీకి లీడర్ లేకుండా పోయాడంట. మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్‌గుప్తా పార్టీని వీడే వారిని బుజ్జగించే ప్రయత్నం కూడా చేయడం లేదంట.నిజామా బాద్ రూరల్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి అనంతరం. నియోజకవర్గం లోనే ఉన్నప్పటికీ.. ఆయన యాక్టివ్‌గా లేకపోవడంతో గులాబీ క్యాడర్ మొత్తం హస్తం గూటికి క్యూ కట్టారట. అధిష్టానం ఇప్పుడు రూరల్ నుంచి కాకుండా గతంలో బాన్సువాడ ఎమ్మెల్యే గా అనుభవం ఉన్న బాజిరెడ్డిని మళ్ళీ వచ్చే ఎన్నికల్లో అక్కడి నుంచే పోటీ చేయాలని చెపుతున్నా.. ఆయన సుముఖంగా లేరన్న ప్రచారం జరుగుతోంది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ క్యాడర్ని ఉత్సాహపరచడానికి జిల్లాలో పర్యటిస్తున్నా.. నేతలు, వారి సహకారం కరువవ్వడంతో పార్టీ పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు తయారైందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.. ఓవరాల్‌గా చూస్తే జిల్లాలో కారు .. రివర్స్ గేర్లో .. ఫుల్ స్పీడ్‌తో.. పరుగులు పెడుతున్నట్లు కనిపిస్తోందిప్పుడు.

## కశ్మీర్ లా మారిపోయిన రాజస్థాన్

జైపూర్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: రాజస్థాన్ ఈ పేరు వినిపిస్తే చాలు ఎడారి గుర్తుకువస్తుంది.. మండే ఎండలు, ఇసుక దిబ్బల ప్రాంతం కళ్ళ ముందు కనిపిస్తుంది. ఇక మామూలుగా ఫిబ్రవరి నుంచే అక్కడ ఉష్ణోగ్రతలు మండిపోతుంటాయి.. జనాలకు చుక్కలు చూపిస్తుంటాయి.విస్తరించిన ఎడారికి, కనుచూపుమేర కనిపించే ఇసుకదిబ్బలకు నెలవైన రాజస్థాన్ రాష్ట్రంలో ఫిబ్రవరి నెల నుంచే ఎండలు మండిపోతుంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ అనధికారిక కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది. అయితే ఇప్పుడు రాజస్థాన్ రాష్ట్రం కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రంలోని చురు ప్రాంతం మంచుతో నిండిపోయింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల రాజస్థాన్ లో శుక్రవారం వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆ ప్రాంతం మొత్తం మంచు గడ్డలతో నిండిపోయింది. ఫలితంగా అది కాశ్మీర్ ప్రాంతాన్ని తలపిస్తోంది. వడగళ్ల వర్షం కురవడం వల్ల పంటలు మొత్తం దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అక్కడ రాగి, సజ్జ, బంగాళదుంప పంటలు కోతకు వచ్చాయి.. ఈ సమయంలో వడగళ్ల వర్షం కురవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.. సాధారణంగా ఫిబ్రవరి రెండవ వారం నుంచి రాజస్థాన్ రాష్ట్రంలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఈ ఎండల వల్ల అక్కడ జనజీవనం స్తంభించిపోతుంది..రాజస్థాన్ రాష్ట్రం అంటే నిప్పులు కురిపించే ఎండలు గుర్తుకు వస్తాయి. విస్తరించిన థార్ ఎడారి మదిలో మెదులుతుంది. ఇసుక దిబ్బలు, ఒంటెలతో ఆ ప్రాంతం ఒక రకమైన వాతావరణంలో కనిపిస్తుంది. సాధారణంగా ఫిబ్రవరి నెల నుంచే రాజస్థాన్ రైతులు గొర్రెలు, మేకలు, ఆవులను మేత కోసం ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తుంటారు. జూన్ వరకు కూడా వారు అక్కడే ఉంటారు. ఫిబ్రవరి నుంచి రాజస్థాన్ లో ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగానే నమోదవుతుంటాయి. ఇక మార్చిలో అయితే ఎండలు మండిపోతుంటాయి. ఏప్రిల్, మే నెలల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. అయితే ఫిబ్రవరి నెలలో ఎండలు కొట్టాల్సిన రాజస్థాన్ రాష్ట్రంలో.. వడగళ్ల వర్షం కురిసింది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల వల్ల మంచు గడ్డలు పడ్డాయి . దీంతో ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది. రాజస్థాన్ రాష్ట్రం లోని కొంత ప్రాంతం హిమాలయాలకు దగ్గరగా ఉంటుంది. చలికాలంలో ఇక్కడ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతుంటాయి. మంచు కూడా విపరీతంగా కురుస్తూ ఉంటుంది. అయితే అలాంటి వాతావరణం ఫిబ్రవరిలో చోటు చేసుకోవడం అక్కడి ప్రజలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. చేతికి వచ్చిన పంటలు దెబ్బ తినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాజస్థాన్ రాష్ట్రంలో కురిసిన మంచి వర్షానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. "మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరయ్యే మాకు మంచు వర్షం కాస్త సాంత్వన కలిగించింది. దీనివల్ల మాకు ఎండ నుంచి ఉపశమనం దక్కిందని" సోషల్ మీడియాలో రాజస్థాన్ వాసులు పేర్కొంటున్నారు.రాజస్థాన్ రాష్ట్రంలో నిత్యం భారీగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం మొన్నటి వరకు అక్కడ ఎండలు దంచి కొట్టాయి. అలాంటి చోట మంచు వర్షం కురిసింది. ఇప్పుడు ఆ ప్రాంతం మొత్తం కాశ్మీర్ రాష్ట్రాన్ని తలపిస్తోంది.

## తెలంగాణలో రాత్రిపూట తగ్గనున్న ఉష్ణోగ్రతలు..

### రాబోయే 48 గంటలు కూల్ వెదర్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: తెలంగాణ లో మధ్యాహ్నం పూట ఎండలు చంపేస్తున్నాయి. అయితే రాబోయే 48 గంటలకు చెందిన ఓ గుడ్‌న్యూస్ వినిపించింది. రాబోయే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపుణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారనున్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు కూడా కొంత గుడ్‌న్యూస్ చెప్పారు. ఇవాళ్టి రాత్రి నుంచి హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు తెలిపారు. అయితే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హీట్ ఉన్నా.. ఉదయం పూట మాత్రం టెంపరేచర్లు తగ్గనున్నట్లు వెల్లడించారు. ఇక నగర శివార ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు చెప్పారు. ఉత్తర భారతం నుంచి అకస్మాత్తుగా వీస్తున్న చలిగాలుల వల్ల ఈ మార్పు ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ దిశగా ఆ శీతల గాలులు వీస్తున్నట్లు చెప్పారు. మార్చి 6, 7 తేదీల్లో.. ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల మధ్య ఉండనున్నాయి. ఇక మధ్యాహ్నం మాత్రం 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ ఉండనున్నది. మార్చి 5, 7 తేదీల్లో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. ఉదయం పూట 14 నుంచి 15 డిగ్రీల టెంపరేచర్ ఉండనున్నది. ఇక మార్చి 9వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు మండనున్నాయి.



## దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శ

మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రేగులగూడెం మాజి సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: ఫిబ్రవరి 19న కరీంనగర్ మున్సిపాల్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తున్న ఈ ఈ రొడ్డ యాదగిరిపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎం.ఆర్. పి ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో మాదిగ ఉద్యోగులపై కక్ష సాధింపులు జరుగుతున్నవి అనడానికి పిబ్రవరి 19న ప్రభుత్వ విధులలో వున్నా ఈ ఈ రొడ్డ యాదగిరి పై చేయి చేసుకున్న వారిపై ఇప్పటివరకు కూడా ఎలాంటి చట్టపరమైనా చర్యలు తీసుకోలేదు అంటే కేవలం అది కులావివక్ష అనేది మాకు స్పష్టంగా అర్ధమవుతుంది. గతంలో ఒక దళిత మాజీ కార్పొరేటర్ మున్సిపాల్ ఉద్యోగి పై దురషుగా ప్రవర్తించాడని అతన్ని అరస్ట్ చేయాలనీ ఉద్యోగస్తులు అందరూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసారు కానీ యాదగిరి ఒక మాదిగ సామజిక వర్గానికి చెందిన వారు గనుకే మున్సిపల్ ఉద్యోగస్థులు మౌనం గా ఉండటం అంటే అది కులావివక్షగానే కనబడుతుంది అన్నారు. ఇది కరీంనగర్ జిల్లా లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మా దళిత ఉద్యోగ్యాస్తుల పరిస్థితి ఇలాగే వుంది అని మాకు స్పష్టంగా అర్ధమవుతుంది మాదిగ ఉద్యోగస్తులకు అన్యాయం జరిగితే ఒకలాగా ఇతరులకు జరిగితే ఒకలాగా వ్యవహారిస్తున్నారు అనేది మాకు స్పష్టంగా కనబడుతుంది అందుకోసం మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన ధర్నాలు చేస్తామన్నారు మున్సిపాల్ ఇంచార్జి గా వున్నా కలెక్టర్ ప్రత్యేక చోరువా తీసుకోని ఈ ఈ యాదగిరి న్యాయంచేసి వారిపై చట్టపరమైన చెర్యలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో బెజ్జంకి అనిల్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దండు అంజయ్య మాదిగ చెంచాల నవీన్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి నలిగంటి మల్లేశ్వరి మాదిగ దండు వరలక్ష్మి మాదిగ కొమ్ముల రాజమల్లు మాదిగ సోదిమేళ్ల వాణి మాదిగ ఓదెల శంకర్ మాదిగ బుద్దుల రమేష్ మాస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది నెలల కాలంలోనే ఊహించని ప్రగతి సాకారమైందని సోషియో ఎకనామిక్ సర్వే పేర్కొనడం అతిశయోక్తి. వైఎస్ఆర్‌సిపి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఊరూవాడా ప్రచారం చేసిన టిడిపి కూటమి నేతలు.. ఇంతటి స్వల్పకాలంలో అంచనాలకు మించి అభివృద్ధి చేస్తే అభినందించ వచ్చు. కాని, కనీసం ఒక్క ఏడాదైనా పూర్తి కాకుండానే అంతగొప్ప అభివృద్ధి సాధ్యమా! ఫీల్ గుడ్ భ్రమలు సృష్టించేందుకు తాపత్రయం ఈ నివేదిక అంతటా కనిపిస్తోంది. దానికే 'అన్నీ' మంచి శకునములే' అని కొందరు యోగ్యతాపత్రాలివ్వడం ఎంతవరకు సబబు?

2024- 25లో 12.94 శాతం వృద్ధి రేటుతో 16.06 లక్షల కోట్ల జిఎస్‌డిపి నమోదవుతుందని, తాజాగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ సర్వే అంచనా వేసింది. జాతీయ తలసరి ఆదాయం రూ.2,00,162కి మించి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,68,653 నమోదవుతుందని పేర్కొంది. ఈ నెల 31తో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా.. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని తేల్చేసింది. కుబేరులకు, సామాన్యులకు మధ్య పెరుగుతున్న తీవ్ర అంతరాల విషయం ఏమాత్రం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వ జోక్యంతో ఉల్లి ధరలను నియంత్రించినట్లు వివరించిన సర్వే భారీగా పెరిగిన ఇతర నిత్యావసర వస్తువుల ధరల విషయాన్ని దాటేసింది. వ్యవసాయరంగం రూ.5.19 లక్షల కోట్ల అదనపు స్థూల విలువను జోడిస్తుందని, సాగులో 15.86 శాతం, మత్స్యరంగంలో 16 శాతం వృద్ధి రేటు ఉంటుందని వివరించింది. పారిశ్రామిక రంగం 6.71 శాతం, సేవల రంగం 11.70 శాతం వృద్ధి, కమ్యూనికేషన్ 15. 28 శాతం, బ్యాంకింగ్, బీమా రంగాలు 14.61 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసింది. కాని, పెరుగుతున్న నిత్య జీవితావసర ఖర్చులు గురించిన ఆందోళన కనిపించడం లేదు.

మరోవైపు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను నిర్దేశించింది. రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చడం, స్థూల ఉత్పత్తిని 2.4 ట్రిలియన్లకు పెంచడం, నిరుద్యోగితను 5.8 శాతం నుంచి 2 శాతం కంటే తగ్గించడం, మహిళా శ్రమ శక్తి భాగస్వామ్యాన్ని 80 శాతానికి పెంచడం, 95 శాతం కంటే ఎక్కువమంది శ్రామికులను నైపుణ్యం కలిగిన వారిగా మార్చడం వంటి భారీ లక్ష్యాలు ఉన్నాయి. 22 ఏళ్ల తరువాతి లక్ష్యాల సంగతి సరే! ఈ ఐదేళ్లలో అలాంటి నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని, కార్యాచరణలోకి దిగితేనే సార్థకత. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శలు ఎక్కుపెట్టిన కూటమి పాలనలో తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర అప్పు రూ.4,91,734 కోట్ల నుంచి రూ.5,64,488 కోట్లకు చేరింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం గత ఏడాది 34.58 శాతం కాగా, 2024-25కి 35.15 శాతానికి పెరిగింది. మరి 'కూటమి' పాలనలో కూడా రాష్ట్రం అప్పుల కుప్పగానే మారుతోంది కదా!

నీతి ఆయోగ్ రూపొందించిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ) ఆధారంగానే రాష్ట్ర ప్రణాళికా శాఖ రూపొందించిన లెక్కల ప్రకారమే 0.002 ఎంపిఐ స్కోరుతో కేరళ అతి తక్కువ పేదరికాన్ని కలిగివుంది. లక్షల కోట్లు పేదరిక నిర్మూలన కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్రప్రభుత్వం ఆ రాష్ట్రంతో పోలిస్తే 0.025 ఎంపిఐ స్కోర్‌తో తొమ్మిదో స్థానంలో ఉండటానికి కారణాలేమిటో విశ్లేషించాలి.

పరిమితమయ్యాం. బడిలో పిల్లలను చేర్చడం, డ్రాపవుట్లు లేకుండా చూడటం, తాగునీరు, విద్యుత్ %౯%. ఇలా అన్నింటా వెనుకబాటే! అంతెందుకు ఒక్క అంశంలోనూ దేశంలో తొలిస్థానంలో లేకపోవడమే మన పాలకుల తీరును ఎత్తిచూపుతుంది. సోషియో ఎకనామిక్ సర్వే వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, దాని ఆధారంగా పరిస్థితిని చక్కదిద్దేందుకు మంచి సాధనం.అందుకు భిన్నంగా ఆత్మస్తుతి,పరనిందకుపరిమితమైతే ప్ర యోజనం ఉండదు సరికదా పొరపాటు గుణపాఠాలకు దారితీస్తుంది.

# అమెరికాకు డీప్ సీక్ షాక్

పెద్దగాఎవరికీ తెలియని, ఓ చిన్న చైనాకంపెనీ, డీప్‌సీక్ అనే ఏ.ఐ మోడల్ (కృత్రిమ మేధ నమూనా)ను,ఆవిష్కరించి మొత్తం ప్రపంచం లోని సాంకేతిక నిపుణులందరినీ దిగ్భ్రముల్ని చేసింది. ప్రఖ్యాతిగాంచిన ఓపెన్ ఏ.ఐ తాజా నమూనాలతో సరిపోలే ఈ విధంగా ఈ డీప్ సీక్ ఉండటం, దీనికైన వ్యయం అతి స్వల్పంగా ఉండటం ఈ దిగ్భ్రమకు కారణం. గత నెల టెక్ ప్రపంచమంతా ఒకటే హడావుడి. ఎన్విడియా కంపెనీ ప్రాభవాన్ని ఊపరి బిగపట్టుకొని అందరూ ఆస్వాదిస్తున్న తరుణంలో, డీప్ సీక్ వచ్చి, ప్రముఖ టెక్ కంపెనీలకు ట్రిలియన్ డాలర్ల నష్టం చేసి దు:ఖాన్ని మిగిల్చింది. ఉన్నత స్థాయి గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జిపియు)ను ఉత్పత్తి చేసే, ఈ ప్రఖ్యాత ఎన్విడియా కంపెనీ, కూడా భారీగా నష్టపోయింది. ఒకేరోజు 600 మిలియన్ల డాలర్లు కోల్పోయింది. నిజానికి చైనాకు ఉన్నత స్థాయి చిప్స్ ఎగుమతిపై అమెరికా పెట్టిన తీవ్రమైన ఆంక్షలను, తట్టుకుంటూనే, చైనా కంపెనీ డీప్ సీక్‌ను చాలా తక్కువ వ్యయంతో తయారు చేసింది. ఓపెన్ ఏ.ఐ, ఆంత్రోపిక్, గూగుల్, మెటా లాంటి కంపెనీలు పెడుతున్న ఖర్చులో అది 3-5 శాతం కూడా ఉండదు.

**ఆంక్షల మధ్య ఎదిగిన డీప్ సీక్:** ఇమేజ్ డేటా లను జి.పి.యు లు ప్రాసెస్ చేస్తాయి. ఇప్పుడివి అన్ని ఏ.ఐ మోడళ్లలోనూ వాడుతున్నారు. జి.పి.యు లను చైనాకు అందుబాటులో లేకుండా చేయాలని అమెరికా చూసింది. కొద్ది ఇన్వెస్ట్‌మెంట్లతో, చిన్న చిన్న టీమ్‌లతో మౌలికమైన ఏ.ఐ మోడళ్లను తయారుచేసే పనికి ఎవరు పూనుకున్నా, వ్యర్థమని, అమెరికన్ టెక్ దిగ్గజాలతో పోటీ పడలేరనీ అనేవారు. పోయిన సంవత్సరం భారతదేశ పర్యటనలో, 'ఓపెన్ ఏ.ఐ గురు'గా ప్రాచుర్యంలో ఉండే శామ్ ఆల్ట్ మన్ కూడా ఈ మాట అన్నాడు. ఇండియన్ టెక్ గురు నందన్ నీలేఖరి కూడా దాదాపు ఇదే అన్నాడు. మౌలికమైన ఏ.ఐ మోడళ్లను తయారు చేసే పని జోలికి ఇండియా పోకూడదని, వాటిని వాడుకోవడం మాత్రం చేయాలని, తయారీ నియంత్రణలను అమెరికాకు వదిలేయాలని ఆయన అన్నాడు. అయితే, ఈ అభిప్రాయంతో గట్టిగా విభేదించిన అరవింద్ శ్రీనివాసన్ (పర్‌ప్లెక్సిటీ అనే ఏ.ఐ కంపెనీకి సహా వ్యవస్థాపకుడు, సిఇఓ కూడా) లాంటి వాళ్లూ లేకపోలేదు.

శామ్ ఆల్ట్‌మన్ చెప్పింది తప్పని డీప్ సీక్ రుజువు చేసింది. దానిది చాలా తక్కువ బడ్జెట్. కానీ మిలియన్ల డాలర్లు ఖర్చు పెట్టే పెద్ద కంపెనీలతో ఢకొన్నది. అది కూడా హార్డ్ వేర్‌పై అమెరికా పెట్టే అనేక నియంత్రణలను తట్టుకొని. ఇటువంటి నియంత్రణలకు పనికి వచ్చే విధంగా ఎన్విడియా కంపెనీ చైనా మార్కెట్ కోసమే హెచ్ 800 చిప్స్‌ను ప్రత్యేకంగా తయారు చేసింది. అయితే శాస్త్ర సాంకేతిక పురోగమనాలను, వ్యాపార ఆంక్షలతో అడ్డుకోలేరనే చారిత్రక సత్యం టెక్ ప్రపంచానికి ఇప్పుడిప్పుడే అవగతం అవుతున్నది.

ఏ.ఐ మోడళ్లు మామూలివి కావు. మన ప్రశ్నలకు జవాబు చెప్పే, మంచి సంక్షిప్తీకరణలు చేసే, గూగుల్ సెర్చ్ కంటే మెరుగ్గా ఉన్నట్లనిపించే, చాట్ జిపిటి చాట్ బోట్స్ లేదా డీప్ సీక్ చాట్ బోట్స్ కాదు. చాట్ జిపిటి కూడా ఇంటర్నెట్‌లో ఉన్న సమాచారమే ఇస్తుంది తప్ప, కొత్త విషయం చెప్పదు. కానీ ఈ కొత్త ఏ.ఐ నమూనాలు, తార్కికంగా వ్యవహరిస్తాయి. సరికొత్తవి నేర్చుకుంటాయి. వీటినే రీజనింగ్ మోడళ్లు (తర్కించే నమూనాలు) అంటున్నారు. మానవ మేధను అనుకరించాలనుకొని, పెద్దగా సఫలం కాలేకపోతున్న ఆర్టిఫీషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) కూడా ఈ రీజనింగ్ మోడళ్ల దారిలో నడవాల్సిందే. ఇప్పుడు జరుగుతున్న పరిశోధనలన్నీ, ఈ రీజనింగ్ మోడళ్లలోనే జరుగుతున్నాయి. ఇక్కడే డీప్ సీక్ సాధించిన ఘనత ఉంది. శక్తివంతమైన అమెరికన్ డిజిటల్ కంపెనీల కంటే ఎక్కువగా గానీ, లేదా కనీసం దానితో సరి సమానంగా గాని డీప్ సీక్ వెళ్లిందని అంటున్నారు. ఏఐ విషయంలో 'అమెరికాను చైనా కబళిస్తోందా?' అంటూ పత్రికా శీర్షికలు పెడుతున్నారు.

అయితే అమెరికన్ కంపెనీలను దిమ్మెర పోయేట్టుగా చేసింది మరొకటుంది. ఏ.ఐ లో అమెరికన్ టెక్ కంపెనీలను చైనా దాటుకొని వెళ్లిందనేది పక్కన పెడితే, 8 బిలియన్ల కోట్ల డాలర్ల విలువ కూడా చేయని ఒక కంపెనీ, పెద్దగా గత అనుభవం లేని కంపెనీ, అతి తక్కువ ఖర్చుతో ఈ ఫలితాన్ని సాధించడం ఏ విధంగా సాధ్యమైంది? అనేది వారి ప్రశ్న. ఓపెన్ ఏ.ఐ తో సరితూగే నమూనాను, రెండు నెలల్లోనే, ఆరు బిలియన్ల డాలర్లు మాత్రమే ఖర్చు పెట్టి ఏ విధంగా సాధించారనేది ఒక పెద్ద ప్రశ్న. పైగా, ఈ విజయాన్ని, ఎన్విడియా కంపెనీ ఇచ్చిన హెచ్ 800 లాంటి, తక్కువ సామర్థ్యపు చిప్స్‌ను వాడి సాధించారు. చైనా సాంకేతిక నాణ్యతలంటే ఒక తీవ్రమైన అపనమ్మకం చాలామందికి ఉంది. దాన్ని పటాపంచలు చేయడానికే చైనా డీప్ సీక్‌ను ఓపెన్ సోర్స్ చేసింది. తమ పరిశోధనల గురించిన వివరమైన వ్యాసాలను ప్రచురించింది.

**క్వాంట్‌లు అంటే:** ఇంతకూ ఈ డీప్ సీక్ కి వెనుక ఏ కంపెనీ ఉంది? ఎవరెవరున్నారో? చూద్దాం. ఫైనాన్షియల్ ప్రపంచంలో వారిని క్వాంట్స్ అంటారు. వీళ్లు గణిత శాస్త్రాన్ని, కంప్యూటర్ ప్రోగ్రాముల మోడళ్లను అనుసంధానం చేసిపని చేస్తారు. 2008లో వచ్చిన వాల్ స్ట్రీట్ కుప్పకూలి, సబ్ ప్రైమ్ సంక్షోభం రావడానికి వీళ్లనే కారణంగా చూపిస్తారు. ఆ విధంగా వీరికి చెడ్డ పేరు కూడా కొద్దిగా వచ్చింది. కానీ వీళ్ళు లేకపోతే ఈ ఫైనాన్స్ ప్రపంచానికి గడవదు. డీప్ సీక్ వెనుక ఉన్నది లియాంగ్ వెంగ్ ఫెంగ్‌అనబడే ఒక క్వాంట్. 2012లో తాను మదుపు చేసిన 12 బిలియన్ల డాలర్లలో, మూడో భాగం వరకు పోగొట్టుకున్నాడు. మిగిలిన కొంచెం డబ్బులతో, మరికొందరు క్వాంట్‌లను టీమ్‌గా చేసి, కృత్రిమ మేధ వైపు మళ్లించాడు.

అయితే డీప్ సీక్ కొత్త గణిత విజ్ఞానాన్నేమీ కనుక్కోలేదు. వాళ్లు చేసిందంతా, కొంచెం ఇంజనీరింగ్ తెలివి ఉపయోగించి, రెండు కొత్త మోడళ్లను సృష్టించడమే. కంప్యూటింగ్ వైపు డబ్బులు వెదజల్లితే సమస్యలు అవే పరిష్కారం అవుతాయి. అని చాలామంది లాగా వాళ్లు అనుకోలేదు. ఓపెన్ ఏ.ఐ, ఆంత్రోపిక్ కంపెనీల నమూనాలతో సరి సమానమైన ప్రపంచ స్థాయి నమూనాలతో డీప్ సీక్‌ను పోల్చవచ్చని, ప్రఖ్యాత టెకి జాఫ్రి ఇమాన్యుయేల్ అభిప్రాయపడ్డారు. కానీ ఈ కంపెనీలు పెట్టిన ఖర్చుతో పోల్చుకుంటే, డీప్ సీక్‌కు ఆయన ఖర్చు 5 శాతం మాత్రమే. ఇమాన్యుయేల్ అంచనా ఏమంటే, డీప్ సీక్ మిగిలిన ప్లాట్ ఫామ్స్ కంటే 40-50 రెట్లు మెరుగ్గా పనిచేయగలదని. డీప్ సీక్ మోడళ్లను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారు. అంతేకాదు మార్పులు చేర్పులకు వీలుగా, గిట్ హబ్ లాంటి వాటిలో కూడా వాటిని విడుదల చేశారు. ఇంకా, వారు ఏ విధంగా డీప్ సీక్‌ను నిర్మించారో, దశలవారీగా వివరిస్తూ టెక్నికల్ రిపోర్టులను అందరికీ అందుబాటులో ఉంచారు. అంటే వారు తయారు చేసిన మోడళ్లను, దాని వెనుక ఉన్న వైజ్ఞానికాంశాలను మాత్రమే కాకుండా, ఒకవేళ ఏవైనా సమస్యలు వస్తే వాటిని ఏ విధంగా పరిష్కరించారో కూడా, విశ్లేషణలను అందరికీ అందుబాటులో ఉంచారు. అంటే ఎవరైనా సరే, వీటి ఆధారంగా సొంత మోడళ్లను తయారు చేసుకుని, తమ సర్వర్లలో ఉపయోగించుకోవచ్చన్నమాట.

**పర్యవసానాలు:** డీప్ సీక్ సృష్టించిన మార్కెట్ షాక్‌కు మూడు పర్యవసానాలు ఉన్నాయి. మొదటిది, ఏ.ఐ బూమ్‌లో ఒక వెలుగు వెలిగిన ఎన్విడియా కంపెనీ, షేర్ల విలువలు ఒక కుదింపుకు గురి అవుతున్నాయి. ఇక, రెండవది, ఏ.ఐ పోటీలో చిన్న కంపెనీలు కూడా, ప్రవేశించే ధైర్యం చేయగలుగు తున్నాయి. పెద్ద పెద్ద కంపెనీలు భయపెట్టినట్టు అదేమీ అంత వ్యయభరితమైనది కాదని అర్థం చేసుకుంటున్నారు. జీవ పరిణామంలో లాగే, పెద్ద పెద్ద జంతువులే ఈ పోటీలో గెలవాలనేదేమీ లేదు.

మూడవ విషయం ఏమిటంటే, టెక్నాలజీపై ఆంక్షలు ఉంచినా అవి పెద్దగా పని చేయవని. న్యూక్లియర్ రంగంలో కానీ, అంతరిక్ష రంగంలోగానీ మన దేశంలో ఈ ఆంక్షలు పనిచేయలేదని మనకు తెలుసు. అట్లాగే చైనాపై ఏ.ఐ రంగంలో పెట్టిన ఆంక్షలు కూడా పనిచేయలేదు. కంప్యూటింగ్ పెంచుకుంటూ పోవడం ఒకటే, మార్కెట్ వాటాను పెంచుకోవడానికి మార్గం కాదని అర్థమైన తర్వాత, ఏఐ పరిశ్రమ కోసం ఇంతింత పెద్ద డేటా సెంటర్లు అవసరమా? అనే ప్రశ్న వస్తుంది. మైక్రో ప్రాసెసర్లు, కంప్యూటర్లు తొలి రోజుల్లో ఎటువంటి కుదుపునిచ్చాయో, అటువంటి షాక్‌నే ఇప్పుడు డీప్ సీక్ ఇస్తోంది. కంప్యూటర్లలో అభివృద్ధి అంటేనే, ఒకప్పుడు పెద్ద పెద్ద గదుల్లో, పెద్ద పెద్ద కంప్యూటర్లు నిర్మించడంగా అనుకునేవారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన రెండవ రోజునే, 500 కోట్ల డాలర్లతో స్టోర్ గేట్ అనే బృహత్ ప్రాజెక్టును ప్రకటించాడు. శక్తివంతమైన డేటా ప్రాసెసింగ్ యూనిట్లతో కూడిన డేటా సెంటర్లను నిర్మించడం అనే ప్రణాళిక ఇందులో ఉంది. ఇవన్నీ దాదాపు ఎన్విడియాకు సంబంధించినవే. ఈ డేటా సెంటర్లకు పెద్ద ఎత్తున విద్యుత్ శక్తి అవసరం అవుతుంది. దీనికోసం, డ్రిల్ చేసిన సహజ వాయువులతో విద్యుత్తు ఉత్పత్తి చేయాలనే ట్రంప్ వ్యవహారం కూడా బొక్క బోర్లా పడేట్టు ఉంది. ఈ డేటా సెంటర్లే లేకుంటే, సహజ వాయువు నుండి ఉత్పత్తి చేసే విద్యుత్ శక్తికి పెద్దగా. గిరాకీ ఉండేట్టు లేదు. ఎందుకంటే అమెరికాలో సౌరశక్తి, పవన విద్యుత్‌లు, మరింత చౌకగా లభ్యం అవుతున్నాయి. మొత్తం మీద డీప్ సీక్ పెద్ద పెద్ద ప్రణాళికలపై ఉండే మోజును తుత్తునియలు చేసింది. ఒక విధంగా అమెరికాకు గ్రీన్ హౌస్ వాయువులు పెరిగే బెడద కూడా తగ్గింది.

ఒక గొప్ప తాత్వికుడు అన్న మాటేమిటంటే%౯%సమాజంలో ఒక్కోసారి పదుల సంవత్సరాలు గడుస్తూ ఉన్నా ఏమీ జరిగినట్టే ఉండదట. కానీ కొన్ని వారాల్లోనే, ఎన్నో దశాబ్దాలలో జరగాల్సినవి జరిగిపోతాయట. బహుశా ఇప్పుడివి అటువంటి సమయాలేనేమో. కనీసం కృత్రిమ మేధకు సంబంధించినంత వరకైనా.

## ఫలించిన హరీశ్‌రావు కృషి..

### రంగనాయక సాగర్‌కు నీటి ఎత్తిపోతలు ప్రారంభం



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: " ఓ వైపు ఎండిపోతున్న పంటలు.. మరోవైపు రంగనాయకసాగర్‌లో అడుగంటుతున్న జలాలు" ఈ పరిస్థితిని చూసి దిగాలుగా ఉన్న సిద్దిపేట నియోజకవర్గ రైతుల పక్షాన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ప్రయత్నం ఫలించింది. మిడ్ మానేరు నుంచి అన్నపూర్ణ రిజర్వాయర్ మీదుగా రంగనాయకసాగర్ రిజర్వాయర్‌లోకి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని హరీశ్ రావు ఇటీవల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖకు స్పందన లేకపోవడంతో ఫోన్ చేసి మాట్లాడారు. రైతుల కష్టాల గురించి క్షుణ్ణంగా చర్చించారు. వెంటనే నీరు ఎత్తిపోయకుంటే 50 వేల ఎకరాల్లో పంట ఎండిపోతుందని.. రైతులంతా తీవ్రస్థాయిలో నష్టపోతారని.. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. యాసంగి పంట చేతికొచ్చేదాకా సాగునీటిని అందుబాటులో ఉంచాలని.. గడిచిన నాలుగేళ్ల పాటు సాగునీరు అందించిన తీరును వివరించారు. కనీసం 1టీఎంసీ నీటిని ఎత్తిపోయాలని కోరారు. ఈ క్రమంలోనే ఈ రోజు ఉదయం అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలు ఎత్తిపోయడం ప్రారంభించారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని.. ఎందుకూ పనికిరాదని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు ఇదే కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగాలైన అన్నపూర్ణ, రంగనాయకసాగర్ రిజర్వాయర్ల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ పంటలకు నీరందిస్తున్నారనే చర్చ జరుగుతున్నది.

## మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి దామోదర అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వచ్చే విద్య సంవత్సరంలో తరగతులు ప్రారంభం అయ్యేలా నూతన మెడికల్ కాలేజీలు సిద్ధం కావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. %మెడికల్ కాలేజీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. నూతన మెడికల్ కాలేజీల నిర్మాణ పనుల పురోగతి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమీక్షలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీ ఎండీ హేమంత్, డీఎంఈ డా. నరేంద్ర కుమార్, నిమ్స్ డైరక్టర్ డా. బీరప్ప, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: బంజారాహిల్స్ రోడ్ నంబర్ 1 లో తాజ్ బంజారా చెరువు దగ్గర కొంతమంది ప్రైవేటు వ్యక్తులు లారీలు ద్వారా మట్టిని డంపింగ్ చేస్తున్నారని సమాచారం అందుకున్న నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బంజారాహిల్స్ పోలీసులకి, జోనల్ కమిషనర్ కి సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న బంజారా హిల్స్ పోలీసులు దంపింగ్ చేస్తున్న రెండు ట్రిప్పర్లను స్వాదీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన రోడ్డు మీద జీ హెచ్ ఎమ్ సి పార్క్ గేట్ నుంచి లోపలకి వెళ్లి ప్రైవేట్ వ్యక్తులు ఎలా డంపింగ్ చేస్తున్నారు వారికి సహకారం అందిస్తున్న వారు ఎవరు అనే అంశంపై విచారణ చేపట్టాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.



విశాఖపట్టణం, శాసనసభ ప్రతినిధి, మార్చి 5: రాజకీయాలు.. ఎప్పుడు, ఎలా మారతా యో.. ఏ నాయకుడు.. ఏ క్షణంలో.. కనుమరుగైపోతాడో చెప్పలేని పరిస్థితి. మొన్నటి వరకు రాజకీయాలను ఏలిన వాళ్లు.. ప్రస్తుతానికి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. తెలుగుదేశంలో సీని యర్ నేతగా చక్రం తిప్పిన దాడి వీరభద్రరావు.. ప్రస్తుతం ఇంటికే పరిమితం అయ్యారట. అనకాపల్లిలో మాస్టారుగా పేరు తెచ్చుకున్న దాడి.. మౌనానికి.. స్వయం కృతాపరాధం కారణమని కొందరంటుం టే.. కనీసం కుమారుడికి కూడా దారి చూపించలేక పోయారని మరికొందరు చెప్పుకుంటున్నారు. దాడి వీరభద్రరావు.. ఉమ్మడి విశాఖ జిల్లాలో పేరు తెచ్చుకున్న నేత. అనకాపల్లి అనగానే టక్కున వీరభద్రరావు పేరు గుర్తొచ్చేంది. రెండు దశాబ్దాలకు పైగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆరేళ్లు ఎమ్మెల్సీగా, మండలి ప్రతిపక్ష నేతగా పనిచేసిన దాడి.. రాజకీయాలకు దూరమైపోయారు. ఎంతో మందికి పాఠాలు చెప్పి జీవితాన్ని ఇచ్చిన ఆయన.. రాజకీయాల్లో వేసిన తప్పటడుగులు వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ పండితులు చెబుతున్నారు. అనకాపల్లిలో మాస్టారు అంటే తెలియని వాళ్లు ఉండరు. ఔఖీ.. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత 1985లో తొలిసారి ఎమ్మె ల్యేగా ఎన్నికై.. అందరితోనూ గౌరవంగా మాస్టారని పిలిపించుకు న్నారు దాడి వీరభద్రరావు. 1985 నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రి అయ్యారు. 2004 వరకూ ఓ వెలుగు వెలిగారు.ఎమ్మెల్యే, మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012 వరకూ శాసనమండలిలో ఎమ్మెల్సీగా.. క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా వీరభద్రరావు పనిచేశారు.అక్కడ వరకూ దాడి రాజకీయ ప్రయాణం సజావుగానే కొనసాగినా.. ఎక్కడో చోట తప్పటడుగు తప్పదన్నట్లుగా ఆయన పొలిటికల్ కెరీర్ ప్రశ్నా ర్థకంగా మారింది. మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికై.. పదవీకాలం పూర్తైన తర్వాత.. రెండోసారి ఎమ్మెల్సీగా చేయలేదనే కోపంతో.. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీతో విభేదించి.. బయటకు వచ్చేశారు. ఆనాడు జైలులో ఉన్న జగన్‌ను నేరుగా కలసి.. వైసీపీ కండువా కప్పుకున్నారు. అదే.. దాడి జీవితాన్ని పూర్తిగా మార్చిందనే వాదనలు ఉన్నాయి.టీడీపీ నుంచి వైసీపీ గూటికి వచ్చిన దాడి వీరభద్రరావు.. 2014 ఎన్నికల్లో తన కుమారుడు దాడి రత్నాకర్‌కు.. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీటు తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేయించారు. నిజానికి పొలిటికల్ కెరీర్ అంతా అనకాపల్లిలోనే జరగటంతో.. ఆ కుటుంబాన్ని విశాఖ పశ్చిమ ప్రజలు ఆహ్వానించలేకపోయారు. కొత్త నియోజకవర్గం కావటం, స్థానిక నేతలతో ఎలాంటి పరిచయాలు లేకపోవటంతో దాడి రత్నాకర్‌కు ఓటమి తప్పలేదు.ఊహించని విధంగా ఓటమి ఎదురుకావటంతో ఆయన కాస్త డిప్రెషన్‌కు లోనయ్యారట. పరిపక్వత చెందిన నేతగా.. హుందాగా వ్యవహరించే దాడి వీరభద్రరావు పూర్తిస్థాయిలో వైసీపీలో నే కంటిన్యూ అయ్యింటే.. బాగుండేదని ఆయనకు కాకపోయినా.. ఆయన వారసులకు లైన్ క్లియర్ అయ్యేదనే వాదన ఉంది. 2014 ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందటం.. పోటీ చేసిన చోట కొడుకు రత్నాకర్ ఓటమి చెందడంతో నిలకడలేని రాజకీయ నేతగా. ఆయన ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు.2019 ఎన్నికల నాటి వరకూ.. ఏ పార్టీలోనూ జాయిన్ కాకుండా.. సైలెంట్‌గా ఉన్న దాడి వీరభద్ర రావు.. వైసీపీ వేవ్ చూసి.. ఆ పార్టీ కచ్చితంగా అధికారం చేపడుతుం దనే ఆలోచనతో మళ్లీ వైసీపీలోనే జాయిన్ అయ్యారట. 2019 ఎన్నికల్లో వీరభద్రరావు కుటుంబానికి.. వైసీపీ అధిష్టానం సీటు ఇవ్వలేదు. అంతేకాకుండా.. ఫ్యాన్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ దాడి కుటుంబానికి ఎలాంటి నామినేటెడ్ పదవులు కూడా కేటాయిం చలేదు. దీంతో.. జగన్‌పై తీవ్రఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసిన దాడి వీరభద్రరావు వైసీపీకి రాజీనామా చేసి.. 2024 అయిపోయారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఎన్నో నామినే టెడ్ పదవులను మూడు పార్టీల్లోని నాయకులకు ఇస్తూ వచ్చినా.. ఆ జాబితాలో దాడి వీరభద్రరావు కానీ.. ఆయన కుమారుడు రత్నాకర్ పేరు గానీ లేదు. దీంతో ఆయన మరోసారి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే టాక్ నడుస్తోంది.ఎమ్మెల్సీగా పదవీకాలం ముగిసిన తర్వాత వైసీపీలో జాయిన్ కావటం..రాజకీయంగా నిలకడ లేకపో వడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతు న్నారు. అందుకే దాడి వీరభద్రరావు, రత్నాకర్‌కు ఎలాంటి పదవులూ దక్కటం లేదనే చర్చ సాగుతోంది. మరోవైపు.. దాడి వీరభద్రరావు టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత కొడుకు రత్నాకర్‌కు వైసీపీ నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సీటు కేటాయించారు. అప్పటివరకూ దాడి వీరభద్రరావుకు కంచుకోటగా ఉన్న అనకాపల్లి స్థానంలో టీడీపీ నుంచి పీలా గోవింద్‌కు అవకాశం లభించింది. 2019 ఎన్నికల్లో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, 2024 ఎన్నికల్లో కొణతాల రామకృష్ణ వరుసగా గెలుస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో అనకాపల్లి సీటును కూటమి కోసం వదులుకున్న పీలా గోవింద్‌కు.. కీలకమైన నామినేటెడ్ పదవి ఇవ్వడమే కాకుండా.. 2029 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పార్టీ టికెట్ ఇస్తామని హామీ కూడా దక్కినట్లు టాక్ నడుస్తోంది. దీంతో ఆ నియోజకవర్గంలో వీరభద్రరావుకు చెక్ పడిందనే చర్చ సాగుతోంది.గవర సామాజిక వర్గానికి చెందిన దాడి వీరభద్రరావు? తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన టీడీపీని వీడి.. వైసీపీలోకి.. మళ్లీ ఆ పార్టీ నుంచి ఫ్యాన్ పార్టీకి మారటం వల్లే రాజకీయంగా నష్టం జరిగిందనే టాక్ నడుస్తోంది. ఇందువల్లే ఆయనకు నామినేటెడ్ పోస్టు కూడా రాలేదనే పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది. అదే సామాజికవర్గానికి చెందిన పీలా గోవింద్‌కు.. నామినేటెడ్ పదవితో పాటు 2029 ఎన్నికల్లో సీటు కూడా ఇస్తామని హామీ ఇచ్చారంటే.. దాడి రాజకీయ జీవితానికి ఇక స్వస్తేననే వార్తలు గుప్పుమంటున్నాయిఒకప్పుడు సొంత క్యాడర్‌లో అనకాపల్లి రాజకీయాలను చక్రం తిప్పిన.. దాడి వీరభద్రరావు.. సొంత అనుచరగణాన్ని కూడా కోల్పోవలసి వచ్చిందని వార్తలు వినిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న దాడి కుటుంబంలో.. ఆయన కుమారుడు రత్నాకర్.. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన సీఎం రమేష్ వెంట తిరుగుతున్నారనే చర్చ సాగుతోంది. ఏది ఏమైనా.. రెండు పడవలపై కాలు పెట్టిన మాస్టారు ఫ్యామిలీ పొలిటికల్ కెరీర్‌కు ఎండ్ కార్డు పడినట్టేననే టాక్ బలంగా వినిపిస్తోంది.



కార్వాన్ యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మెకానిక్ షెడ్ లో అగ్నిప్రమాదం సంభవించి మంటలు చెలరేగిన ఘటన బేగం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే నాంపల్లి గాంధీభవన్ పటేల్ నగర్లో ఉన్న ఓ మెకానిక్ షెడ్‌లో మంగళవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవిం చి భారీగా మంటలు చెలరేగాయి. కాగా ఈ షెడ్‌లో డీజిల్, పెట్రోల్ తో బాష్ పంపు రిపేరింగ్ పనులు జరుగుతున్నాయి. డీజిల్, పెట్రోల్ సామాగ్రి ఉండడంతో భారీగా మంటలు చెలరేగాయి. మెకానిక్ షెడ్ లో అగ్నిప్రమాదం సంభవించి మంటలు చెలరేగిన ఘటన బేగం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.ఒక్కసారిగా మంటలు రావడంతో చుట్టుపక్కల నివసించే వారు భయాందోళనతో పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చేరుకొని మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం సంభవించినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా గతంలో ఇదే ప్రాంతంలో ఓగౌడన్లో అగ్నిప్రమాదం సంభవించి న ఘటన మరువక ముందేమరో అగ్ని ప్రమాదంజరగడంతో స్థానికు లు భయాందోళనలో ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెళ్లికి నిరాకరించిన అమ్మాయిని హత్య చేసి.. సూసైడ్ చేసుకున్నాడు





బెంగుళూరు, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: కర్నాటకలో దారుణం జరిగింది. ఓ అమ్మాయి తనతో పెళ్లికి అంగీకరించలేదని, ఆ ఉన్మాది ఆమెను చంపేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన బెల్గావిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. నాథ్ పాయి సర్కిల్ వద్ద 20 ఏళ్ల ఐశ్వర్య మహేష్ లోహర్ అనే అమ్మాయిని.. 29 ఏళ్ల ప్రశాంత్ కుందేకర్ హత్య చేశాడు. బెల్గావి తాలుకలోని యెల్లూరు గ్రామంలో ఈ ఘటన జరిగింది.ఐశ్వర్యను ఏడాది కాలం నుంచి ప్రశాంత్ ప్రేమిస్తున్నాడు. పెయింటర్‌గా పనిచేస్తున్న ఆ వ్యక్తి.. గతంలో ఓ సారి ఐశ్వర్య తల్లిని పెళ్లి గురించి ప్రస్తావించాడు. ఐశ్వర్యను పెళ్లి చేసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాడు. కానీ ఆర్థికంగా స్థిరపడాలని బాధితురాలి తల్లి నిందితుడికి హితబోధ చేసింది. ఐశ్వర్య పిన్ని ఇంటికి విషం బాటిల్‌తో వెళ్లిన ప్రశాంత్.. పెళ్లి చేసుకోవాలని ఆమెను వత్తిడి చేశారు. ప్రశాంత్ అభ్యర్థనను ఆమె తిరస్కరించింది. విషం తాగేలా ఐశ్వర్యను వత్తిడి చేశాడు. కానీ ఆమె అడ్డుకున్నది. ఆ సమయంలో తన జేబులో ఉన్న కత్తిని తీసి.. ఐశ్వర్య గొంతు కోశాడు ప్రశాంత్. విపరీతంగా రక్త స్రావం కావడంతో ఐశ్వర్య మృతిచెందినట్లు తేల్చారు. ఆ తర్వాత అదే కత్తితో.. తన గొంతు కోసుకున్న ప్రశాంత్.. అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టినట్లు సీనియర్ పోలీసు అధికారి, సిటీ పోలీసు కమీషనర్ యాద మార్టిన్ తెలిపారు.

# కారు కదిలేది ఎన్నడూ...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిలో ఇప్పటికైనా మార్పు రాకపోతే పార్టీ మరొకసారి అధికారంలోకి రావడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆయన ఫాం హౌస్ కు మాత్రమే పరిమితమవుతూ క్యాడర్ ను నిరాశలోనే ఉంచుతున్నారు. సాధారణ ఎన్నికలు జరిగి ఏడాదికిపైగానే అవుతున్నప్పటికీ ఇంకా ప్రజా సమస్యలపై పోరాటానికి సన్నద్ధం కాకపోవడంతో ఆయనలో మార్పు ఇక వస్తుందని ఇటు క్యాడర్, అటు ప్రజలు నమ్మేందుకు అవకాశం లేదు. ఏడాది నుంచి అప్పుడప్పుడు ఎన్నికలప్పుడు తప్పించి ఆయన జనంలోకి రాలేదు. గతంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ చేసిన తప్పిదాలే పార్టీకి శాపంగా పరిణమించాయని చెబుతున్నారు.నేతలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నా ఆయన మాత్రం జనంలోకి రావడానికి ఇష్టపడటం లేదు. కేసీఆర్ గత ఎన్నికల్లో ఓటమిని ఊహించలేదు. తాను అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయని బలంగా నమ్మారు. రాష్ట్ర ఖజానాకు భారంగా పరిణమించినా అనేక పథకాలను ఆయన తీసుకు వచ్చి ప్రజల మనసును గెలుచుకోవచ్చని భావించారు. కానీ జనం ఆయనను నమ్మలేదు. కేవలం సంక్షేమ పథకాలను చూసి మాత్రమే ఓట్లు వేయరన్న విషయం ఎన్నికల అనంతరం తెలిసి వచ్చింది. ఆయన వ్యవహార శైలి ఓటమికి ప్రధాన కారణం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా బయటకు రాకపోవడంతో పాటు వారిని కలిసేందుకు ఇష్టపడక పోవడంతో జనం తమ ఓటుతో తీర్పు చెప్పారు.. అయినా నేటికీ ఆయనలో మార్పు రాలేదు. జనంలో ఉండి వారి సమస్యలను వింటేనే దగ్గరవుతారు. ఏడాది వరకూ వెయిట్ చేశారంటే ఓకే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటుతున్నా ఫాం హౌస్ గడప దాటకపోవడంపై సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారు. అదిగో వస్తారు.. ఇదిగో వస్తారంటూ గులాబీ పార్టీకి చెందిన పత్రికల్లో కథనాలు రావడం మినహా ఆయన మాత్రం బయటకు తొంగి చూడటం లేదు. దీంతో పాటు అధికారంలో ఉన్నప్పుడు పెత్తనం చేసిన కుటుంబ సభ్యులే ఇప్పుడు కూడా పార్టీలో కీలకంగా మారడం కూడా కొన్ని సామాజికవర్గాల వారికి మింగుడు పడటం లేదు. ఇప్పటికైనా కేసీఆర్ తన వైఖరిని మార్చుకుని పార్టీలో కొంత మార్పులు తెచ్చి, తాను మారితే తప్ప గెలుపు గురించి ఆలోచించ కూడదని ఆ పార్టీ నేతలు డిసైడ్ అయినట్లే కనపడుతుంది.

## ఆ పంటకు గిట్టుబాటు ధర కల్పించండి సారూ..



భద్రాచలం, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పిలుపు మేరకు భద్రాచలం మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఆర్డీఓ దామోదర్ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి ఆధారిత రైతాంగం ఎక్కువగా ఉందని, ఆరుగాలం కష్టపడి వరదల కారణంగా నష్టపోయి మిరప పంటను దిగుబడి చేస్తే ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని మిర్చికి క్వింటాకు రు.30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, కొండవీటి తమాషాయ్య, కావూరి సీతామహాలక్ష్మి, పితాని భానుప్రసాద్, మురలా డానియల్ ప్రదీప్, ఇమంది నాగేశ్వరరావు, కొలిపాక శివ ప్రియాంక, రాణి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు క్రీడా పోటీలు



భద్రాద్రి కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: ఇల్లందు ఏరియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా సేవా అధ్యక్షురాలు వీసం.రమ కృష్ణయ్య ఆదేశాలతో ఉద్యోగులకుటుంబాల మహిళలకు సేవా సమితి సభ్యులకు ఆటల పోటీలను స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటిలలో గెలుపొందిన విజేతలకు మర్చి 8 న సి.ఇ.ఆర్ క్లబ్ లో నిర్వహించబడే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో సేవా అధ్యక్షురాలు వీసం.రమ కృష్ణయ్య చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ, మహిళలు, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న గర్రెపల్లి ఆధ్యాత్మిక ప్రవచనము

**-ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ**

**- 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**-లోక కళ్యాణార్థం నిర్వహించే మహా కార్యక్రమం**

మంథని, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: మంథని పట్టణంలోని శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 9వ తేది వరకు సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నిర్వహిస్తున్నారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని శ్రీ ఆమ్నాయవర్ధిని సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. బుధవారం గురు వందనము నిత్య పూజ గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణ స్వాహాకారము అలాగే సాయంత్రం 5 గంటలకు సుహాసినిలచే స్తోత్ర పారాయణము, ప్రదోష పూజ రుద్రక్ర మార్చన, బ్రహ్మశ్రీ వేదమూర్తులు గర్రెపల్లి మహేశ్వర శర్మచే ఆధ్యాత్మిక ప్రవచనము, ప్రసాదన వితరణ అనంతరం మంథని గ్రామ భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించినట్లు బ్రహ్మశ్రీ వేదమూర్తులు చింతలపల్లి ఉ



మా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేష్ అవధాని, ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కొలువుదీరిన మంథనిలో ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్ లు తెలిపారు. ఎంతో ప్రతిష్ట కలిగిన ఈ ఆలయాన్ని పునరుద్ధరించే మహాభాగ్యం కలిగినందుకు వారు ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్తను పట్టుకున్న భార్య

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, మార్చి 5: వేరే మహిళలో అక్రమ సంబంధం పెట్టుకున్న భర్తను భార్య రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సంఘటన బుధవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెంలో చోటుచేసుకుంది. భర్త గత కొద్ది నెలలుగా ఇంటికి రాకుండా ఉండటంతో భార్యకు అనుమానం వచ్చింది. దీంతో అతడిని నిలదీసింది. తీరా ఫోన్ లాక్కొని చూడగా అసలు విష యం బయటపడింది. ఫోన్‌లో ఛాటింగ్‌లు చూసి షాక్ అయిన భార్య శ్వేత తన కుటుంబ సభ్యులతో టీచర్ వాణి ఇంటికి వచ్చి భర్తను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంది. మహిళను భయంకరంగా చితకబాదింది. భయంతో భర్త ప్రశాంత్ గోడ దూకి పరారయ్యాడు. ఆ వీడియోలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. తన తండ్రి మరణిస్తే వచ్చిన డబ్బులను వ్యాపారంలో పెడతా అని చెప్పి 30 లక్షల రూపాయలు, కారు, స్కూటీ, బంగారం తీసుకుని వెళ్లిన భర్త అక్రమ సంబంధం పెట్టుకున్న మహిళకి ఇచ్చాడని భార్య ఆరోపిస్తోంది. తనకి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధితురాలు.

యదార్థవాది తెలుగు దినపత్రిక



# నాగార్జున్‌తో ఊరమాస్ సాంగ్ చేసిన పూజా హెగ్డే



ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న కూలీలో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. క్రేజ్ ఉన్న సమయంలో రెచ్చిపోయింది. రెమ్యునరేషన్ కూడా భారీగానే పెంచేసింది. వచ్చిన అవకాశాలని దేనిని వదులుకోలేదు. అయితే ఇందులో కొన్ని దెబ్బ కొట్టడంతో పూజా ఇప్పుడు రూట్ మార్చింది. కంటెంట్ ఉన్న సినిమాలు, బలమైన పాత్రలే చేయాలని అనుకుంటుందట. ఇప్పుడు కోలీవుడ్‌లో పూజా నటిస్తున్న విజయ్..జన నాయగన్, సూర్య..రెట్రో.. చిత్రాలు కూడా అలాంటివే అని తెలుస్తుంది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే రంగస్థలంలో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి..కూలీలో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ కూలీలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.

# కమల్, అజిత్‌ను ఫాలో అవుతున్న నయన్



ఒకప్పుడు నటీనటులకు తమకు పెద్దవారు ఇచ్చే బిరుదులను ఆదరంగా స్వీకరించి, గొప్పగా చెప్పుకునే వారు. ఆ తర్వాత అభిమానులు ప్రేమతో ఇచ్చే బిరుదులనూ స్వీకరించడం మొదలు పెట్టారు. కొందరైతే దర్శక నిర్మాతలకు సూచన చేసి మరీ బిరుదులను పొందిన వారూ ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం సినిమా రంగంలో సేవ చేసిన వారికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారాలను ప్రకటిస్తూ ఉంటుంది. అయితే అది బిరుదు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తుంది. సినిమా టైటిల్స్ కార్డుల్లో పేరు ముందు పద్మశ్రీ అనే పదాన్ని బిరుదులా ఉపయోగించడం నిషిద్ధం. కావాలనుకుంటే సదరు వ్యక్తి 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' అని పేరు ముందు వేసుకోవచ్చు. అయితే... ప్రభుత్వం ఇచ్చే పద్మ పురస్కారాల కంటే... స్టార్ హీరోలకు, హీరోయిన్లకు, దర్శకులకు అభిమానులు, సినిమా ఇండస్ట్రీ వాళ్ళు ఇచ్చే బిరుదులంటే భలే ఇష్టం. ఎలాంటి సంకోచం లేకుండా ఆ బిరుదులను సినిమా టైటిల్స్ కార్డుల్లోనూ, మీడియాకు ఇచ్చే ప్రెస్ నోట్స్ లోనూ వాడేసుకుంటారు. ఇటీవల ఇలాంటి బిరుదల పట్ల, అభిమానులు తమ పేర్ల ముందు చేర్చుతున్న విశేషణాల పట్ల కొందరు నటీనటులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. తమను పేరుతో సంభోదిస్తే చాలని, ప్రత్యేకమైన బిరుదలను పెట్టవద్దని బహిరంగంగా అభిమానులను వేడుకుంటున్నారు. ప్రముఖ నటుడు, దర్శక నిర్మాత కమల్ హాసన్‌ను కొంతకాలంగా ఉళగనాయకన్ అనే పేరుతో సంభోదిస్తున్నారు. అయితే... తనకు అలాంటి బిరుదులు తగిలించుకోవడం ఇష్టం లేదని కమల్ హాసన్ ఇటీవల స్పష్టం చేశారు. అలానే తమిళ స్టార్ హీరో అజిత్‌ను ఫ్యాన్స్ ప్రేమతో 'తల' అని పిలుస్తుంటారు. అజిత్ కూడా ఇటీవల అభిమానులకు ఓ ఓపెన్ లెటర్ రాసి... అతను అజిత్ అని పిలిస్తే చాలని అన్నారు. ఇప్పుడు అదే బాటలో లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా నడుస్తోంది. గత కొంతకాలంగా సౌతిండియన్ సూపర్ స్టార్ అనే పేరును నయన్ కు విశేషణంగా తగిలించారు. ఆమె ఇటీవల ఉత్తరాదిలోకీ అడుగుపెట్టి, అక్కడా 'జవాన్' సినిమాతో తన సత్తాను చాటింది. దాంతో ఉత్తరాది వారు సైతం నయన్ ను 'లేడీ సూపర్ స్టార్' అనడం మొదలైంది. అయితే... తన పేరు ముందు ఇలాంటివేవీ ఇక మీద పెట్టవద్దని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. నయన్ అనే పేరే తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని, అందువల్ల అదే పేరుతో తనను సంభోదించమని ఆమె కోరింది. 'రేపు ఎలా ఉంటుందో మనకు తెలియదు. కానీ అభిమానుల ప్రేమ నాకు ఎప్పుడూ ఉంటుందని భావిస్తున్నాను. వారికి వినోదం పంచడానికి నేను ఎల్లప్పుడూ కష్టపడుతూనే ఉంటాను. సినిమా అనేది మనందరినీ కలిపింది. దానిని అందరం కలిసి ఆస్వాదిద్దాం' అని నయన్ ఆ లేఖలో పేర్కొంది. ఇక సినిమాల విషయానికి వస్తే నయనతార 'ముక్కుత్తి అమ్మన్ -2, రక్కాయి, మన్ననగట్టి సిన్స్ 1960, టెస్ట్' తదితర ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉంది.

# అందంతో కట్టిపడేస్తున్న రెబామోనికా

రెబా మోనికా జాన్ ఒక భారతీయ నటి, మోడల్, ఆమె తమిళ, మలయాళ చిత్రాలలో ప్రముఖంగా పని చేస్తుంది మరియు కొన్ని తెలుగు మరియు కన్నడ చిత్రాలలో పని చేసింది. తాజా సోషల్ మీడియా ఈ కోమలి షేర్ చేసిన తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా వీటిపై ఓ లుక్ వెయ్యండి. 4 ఫిబ్రవరి 1994న కర్ణాటక రాజధాని బెంగుళూరులో ఓ మలయాళీ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రెబ మోనికా జాన్. ఈ ముద్దుగుమ్మ తండ్రి పేరు జాన్, ఈమె తల్లి పేరు మినీ జాన్. ఈ బ్యూటీ కుటుంబం క్రైస్తవ మతానికి చెందినవారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో సేక్రేడ్ హార్ట్ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల విద్యను పూర్తి చేసింది ఈ భామ. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది ఈ అందాల తార రెబ. 2022లో క్రైస్తవ సంప్రదాయంలో కుటుంబీకులు, బంధుమిత్రుల మధ్య జోమోన్ జోసెఫ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ వయ్యారి సినిమాలకు ముందు కొన్ని ప్రకటనలలో కనిపించింది. అందులో ధాత్రి హెయిర్ ఆయిల్ ప్రకటన చాల ప్రముఖమైనది. 2016లో జాకోబింటే స్వర్గరాజ్యం అనే మలయాళీ



ఫ్యామిలీ డ్రామాతో సినీరంగ ప్రవేశం చేసింది. తర్వాత మలయాళీ, తమిళ చిత్రాల్లో కనిపించింది. 2023లో శ్రీవిష్ణుకి జోడిగా కామెడీ డ్రామా చిత్రం సామజవరగమన చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది రెబ జాన్. ఈ నెల 29న విడుదల కానున్న తెలుగు కామెడీ ఎంటర్టైనర్ మ్యాడ్ స్క్వేర్ సినిమా ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించనున్న ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికి విడుదలైన ఈ పాట లిరికల్ వీడియోకి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది.

# పార్లమెంట్‌కు రామ్‌చరణ్ ఎందుకో తెలుసా..?



ఆర్ఆర్ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత 'గేమ్ ఛేంజర్' అంటూ వచ్చాడు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అవుతుందనుకుంటే బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ప్రస్తుతం ఒక సినిమా చేస్తున్నాడు. ఆయన కథానాయకుడిగా రాబోతున్న తాజా ప్రాజెక్ట్ 16. పాన్ఇండియా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమాకి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తుండగా.. ఏ.ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ఉత్తరాంధ్రా స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా కోసం రామ్ చరణ్ పార్లమెంట్‌కి వెళ్లబోతున్నాడు. ఈ సినిమాలోని కథలో భాగంగా.. ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు మేకర్స్. ఇందులో భాగంగానే రామ్‌చరణ్ పార్లమెంట్‌లో జరిగే షూటింగ్‌లో పాల్గొననున్నాడు. ఈ షూటింగ్ కోసం చిత్రబృందం ఇప్పటికే అవసరమైన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకొగా.. అధికారుల నుంచి అనుమతుల కోసం ఎదురుచూస్తుంది. ఇక అనుమతి వచ్చిన అనంతరం పార్లమెంట్‌లో షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం. అదే సమయంలో.. ఢిల్లీలోని జమా మసీద్ వద్ద కూడా కొన్ని సన్నివేశాలను చిత్రీకరించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు, కానీ రంజాన్ మాసం కారణంగా ఆ షెడ్యూల్ మార్చి చివరి వరకు వాయిదా పడే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయంపై ఉత్తరాంధ్ర ప్రాంతంలోని గ్రామీణ నేపథ్యంలో సాగే కథకి పార్లమెంట్‌కి లింక్ ఏంటి అని నెటిజన్లతో పాటు మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా చర్చించుకుంటున్నారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కల్యాణ్‌రామ్ సినిమాలో కీలక పాత్రలో విజయశాంతి



నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. విజయ శాంతి కీలక పాత్రలో కనిపిస్తారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అర్జున్ రాంపాల్ విలన్ రోల్ పోషిస్తున్నారు. ఈ సినిమాకు 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇందులో విజయశాంతి పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారని సమాచారం. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత ఆమె మహేశ్ నటించిన సరిలేరు నీకెవ్వరూ' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. తదుపరి కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో కీలక పాత్ర చేయడానికి అంగీకరించారు. ముప్పా వెంకయ్య చౌదరి, సునీల్ బలుసు, అశోక్ వర్ధన్, కల్యాణ్ రామ్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ స్వరాలు అందిస్తున్నారు.

# ప్రెస్‌మీట్ పెట్టి తప్పు చేశాం : బన్నీవాసు



టాలీవుడ్ నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాసు చేసిన ఒక పని వలన తండేల్ సినిమా కలెక్షన్స్‌కి దెబ్బపడింది. అవును ఈ విషయాన్ని బన్నీ వాసు తాజాగా వెల్లడించారు. అసలు విషయానికి వస్తే.. నటుడు నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తెరకెక్కిన చిత్రం తండేల్ . ఈ సినిమాకు చందు మొండేటి దర్శకత్వం వహించగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మించాడు. ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా పైరసీ విషయంలో పెట్టిన ప్రెస్ మీట్ వలన మూవీ కలెక్షన్లపై బాగా ఎఫెక్ట్ పడిందని చెప్పుకోచ్చాడు బన్నీ వాసు. ఈ సినిమా వచ్చి రెండు రోజులు కూడా కాకముందే ఆన్‌లైన్‌లో దర్శనమిచ్చిన సంగతి తెలిసిందే. పలు పైరసీ వెబ్ సైట్‌లలో ఈ సినిమా హెచ్‌డీ వెర్షన్‌లో అందుబాటులోకి వచ్చింది. దీంతో చిత్రబృందం వెంటనే ప్రెస్ మీట్ పెట్టి 'తండేల్' సినిమాను పైరసీ చేస్తున్న వెబ్‌సైట్స్, వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే మా హెచ్చరిక. అందరిపై కేసులు పెడుతున్నాం. మీరు జైలుకి వెళ్లే అవకాశం ఉందంటూ హెచ్చరించింది. అయితే ఇలా ప్రెస్ మీట్ పెట్టడం వలనే ఎక్కువ నష్టపోయాం అంటూ చెప్పుకోచ్చాడు బన్నీ వాసు. బన్నీ వాసు మాట్లాడుతూ.. ""తండేల్' వెర్షన్‌లో అందుబాటులోకి వచ్చిందని తెలియడంతో సైబర్ నేరగాళ్లకు వార్నింగ్ ఇవ్వాలని ప్రెస్ మీట్ పెట్టాం. కానీ ఆ ప్రెస్ మీట్ పెట్టడం వలన మాకే నష్టం జరిగింది. ఈ ప్రెస్ మీట్ పెట్టకముందు వరకు తండేల్ ప్రింట్ లీక్ అయ్యిందని ఎవరికి తెలియదు. మేము ప్రెస్ మీట్ పెట్టిన తర్వాతే ఇంకా ఎక్కువగా ప్రచారం జరిగి తండేల్‌ని పైరసీ వెర్షన్‌ను ఎక్కువమంది చూశారు. ప్రెస్ మీట్ పెట్టినందుకు ఇప్పటికి బాధపడుతున్నాము అంటూ" బన్నీ వాసు చెప్పుకోచ్చాడు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.